
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 02, జులై 2025 16 పేజీలు





2వ పేజీలో..

# సమాజంలో అత్యంత కీలకమైనది వైద్య వృత్తి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త జూలై 1

జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో ఉత్తమ సేవలు అందించిన డాక్టర్లను శాలువా

**పార్టీకి వీర విధేయుడు**

**సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో వివిధ హోదాల్లో పనిచేసిన గుర్తింపు**

**ఏబీవీపీతో రాజకీయ ప్రస్థానం ప్రారంభం**

**రామచందర్ రావు సేవలు గుర్తించిన పార్టీ జాతీయ అధిష్టానం**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీ శ్రేణుల సంబరాలు హర్షం వ్యక్తం చేస్తున్న కోదాడ ప్రాంతవాసులు**

## కోదాడ ప్రాంతీయుడే..

# కమల దళపతి





## నాలుగున్నర దశాబ్దాలుగా పార్టీలో క్రియాశీలక పాత్ర

2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

కష్టపడి పనిచేసే వారికి తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుంది. పనిచేస్తున్నప్పుడు ఒడిదుడుకులు సహజం. ఓపిక, సహనం, అంకుటిత దీక్షతో పనిచేస్తూ ముందుకు వెళితే ఏదో ఒక రోజున విజయం సొంతం చేసుకోవచ్చు. విజయాన్ని సాధించేటప్పుడు మధ్యలో అపజయాలు కూడా జరుగుతాయి. అంతమాత్రాన వెనుకంజ వేయకూడదు. నిరుత్సాహానికి గురికాకూడదు. విజయం సాధిస్తానని పట్టుదలతో ముందుకు సాగితే అందుకు ఆత్మవిశ్వాసం తోడైతే అనుకున్న విజయాన్ని ఎవరు ఆపలేరు. ప్రతి వ్యక్తి జీవితంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటారు. సమస్యలు లేని జీవితము ఉండదు. అధిగమిస్తూ ముందుకు వెళితేనే అగ్ర భాగాన

# రెండున్నర నెలల్లో 1500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేశాం

**మానవ హక్కుల ఉల్లంఘన పై ఫిర్యాదు చేసే విచారించి చర్యలు తీసుకుంటాం**

**రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్**



2 లో..

నల్లగొండ, ప్రభాతవార్త, జులై 1 :

గడచిన రెండున్నర నెలల్లో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 1500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ తెలిపారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు వచ్చిన ఫిర్యాదులను మానవ హక్కుల కమిషన్ వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటుందని



2వ పేజీలో..

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు**

భువనగిరి ,జులై 1 ప్రభాతవార్త

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి జరిమానా విధించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు హెచ్చరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గారి ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా అప్రోప్రీయే ట్ అథారిటీ కమిటీ పిసిపి ఎన్డిటి చట్టము సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల 1994 పిసి !!పిఎన్ డి టి అమల్లోకి వచ్చిందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలు విధిగా నిర్దేశించిన రూల్స్ ప్రకారము నిర్వహించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించినట్లయితే స్కానింగ్ సెంటర్ల యొక్క రిజిస్ట్రేషన్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. చట్ట ప్రకారం డాక్టర్లు సిబ్బంది, నిర్వాహకులు

## కమల దళపతి కోదాడ ప్రాంతీయుడు

(మొదటి పేజీ తరువాయి..)

నిలుస్తాము. లేనిపక్షంలో అందరి వెనకాల నిలబడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారమే పరమావధిగా భావిస్తూ పార్టీకి వీర విధేయుడిని అనిపించుకుంటూ మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగితే పదవులు వాటి అంతటవే వరిస్తాయి. ఈ నేపథ్యంలోనే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నారపు రాజు రామచందర్ రావు ఎన్నిక కావడం చెప్పుకోవచ్చు. ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో పదవులను నిర్వహించారు. పార్టీ పదవులతో పాటు ఎమ్మెల్సీగా కూడా పనిచేశారు. నాలుగున్నర దశాబ్దాల పాటు బిజెపిలో క్రియాశీలకంగా పనిచేస్తూ తనదైన ముద్ర వేసుకొని రాష్ట్ర కమల దళపతిగా ఎన్నికయ్యారు. కోదాడ ప్రాంతానికి చెందిన రామచందర్ రావు ఎన్నిక పట్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. కోదాడ ప్రాంత పార్టీ శ్రేణులు, అభిమానులు, ఆయన శ్రేయోభిలాషులు హర్షం ప్రకటించారు. ఆయన ఎన్నిక ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్రంలో బిజెపి మరింత పటిష్టపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి సంఘ నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి అంచలంచెలుగా రాష్ట్ర కమల దళపతిగా ఎన్నిక కావడం గర్వించదగ్గ విషయమని పేర్కొంటున్నారు. పార్టీకి వీర విధేయుడుగా పనిచేసిన నేపథ్యంలోనే గుర్తించి పదవి కట్టబెట్టిందని అంటున్నారు. బిజెపిలో కష్టపడి పనిచేసే వారికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని పార్టీ నాయకులు స్పష్టం చేస్తున్నారు. ఇందుకు ఉదాహరణ రామచంద్రరావు అని అంటున్నారు. మంగళవారం ఆయన ఎన్నిక లాంఛనం కావడంతో కోదాడ ప్రాంతంలోని ఉమ్మడి నల్గొండ జిల్లాలోని బిజెపి శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు పార్టీలో వివాదారహితుడని పేరు ఉంది. క్రియాశీలకంగా పనిచేస్తూ పోతుండడంతో అధిష్టానం గుర్తించి వివిధ పదవులను కట్టబెట్టింది. ఎక్కడ కూడా ఇచ్చిన బాధ్యతలను విస్మరించకుండా సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ ఆయా విభాగాల్లో పార్టీని పటిష్టపరిచి పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసి పార్టీకి వీర విధేయుడు రామచంద్రరావు అనిపించుకున్నారని పార్టీ నాయకులు అంటున్నారు. రామచంద్ర రావు స్వగ్రామము సూర్యాపేట జిల్లా కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామం. తండ్రి ప్రొఫెసర్ ఎస్వీఆర్ లక్ష్మీనారాయణ రావు. తల్లి పేరు రాఘవ సీతమ్మ. తండ్రి లక్ష్మీనారాయణ రావు ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్ గా పని చేశారు. హైదరాబాదులోనే స్థిరపడ్డారు. రామచంద్రరావు బాల్యము, చదువు హైదరాబాదులోనే కొనసాగింది. రామచంద్రరావు అమ్మమ్మ ఊరు కోదాడ నియోజకవర్గంలోని అనంతగిరి మండల కేంద్రం. రామచంద్రరావుకు ఇద్దరు సోదరులు ఉన్నారు. పెద్ద తమ్ముడు ప్రొఫెసర్ ఎస్వీ రమణారావు. ఆయన జేఎన్టీయూ రిజిస్ట్రార్ గా, వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ గా పనిచేశారు. ప్రస్తుతము రాయపూర్ ఎన్ ఐ టి డైరెక్టర్గా పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్ఐటి కి కూడా ఇన్చార్జి డైరెక్టర్గా ఉన్నారు. రెండవ తమ్ముడు హేమచంద్ర అమెరికాలో ఉంటున్నారు. రామచందర్రావు బాబాయి కుమారుడు నారప్ప రాజు రాఘవరావు కోదాడలో చిన్న పిల్లల హాస్పిటల్ నిర్వహిస్తున్నారు. ఆయన రాజకీయ నేపథ్యం సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంగా చెప్పవచ్చు. ముందుగా ఏబీవీపీ నాయకుడుగా తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించారు. ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయ విద్య ను అభ్యసించారు. ప్రాథమిక విద్య కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేశారు. రామచంద్రరావు 1977 నుంచి 1980 వరకు ఏబీవీపీ సికింద్రాబాద్ రైల్వే డిగ్రీ కళాశాల అధ్యక్షుడిగా పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ, ఎల్.ఎల్.బి పూర్తిచేసిన ఆయన న్యాయవాదిగా కూడా పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకుంటున్న రోజుల్లో విద్యార్థి సంఘ ఎన్నికల్లో ప్రత్యర్థుల దాడుల్లో గాయపడ్డప్పటికీ ఏమాత్రం అధైర్య పడకుండా ఏబీవీపీ విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేశారు. సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటం సాగించారు. 1986లో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆ తర్వాత రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధిగా, ప్రధాన కార్యదర్శిగా, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా పనిచేశారు. జాతీయస్థాయిలో బిజెపి అగ్ర నాయకులతో రామచందర్రావుకు మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2015 నుంచి 2021 వరకు ఎమ్మెల్సీగా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లో న్యాయవాదిగా పని చేశారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో కూడా న్యాయవాదిగా పనిచేశారు. బిజెపి భావజాలం కలిగిన వ్యక్తి కావడంతో అందరూ ఆయన ఎన్నికను సమర్థించారు. మద్దతు తెలిపారు. ప్రధానంగా వివాదారహితుడుగా పార్టీలో పేరు సాధించారు. ఈ క్రమంలోనే రాష్ట్ర కమల దళపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1980లో పార్టీ యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 1986 నుంచి 1990 వరకు బిజేవైఎం హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా పని చేశారు. 2003 నుంచి 2006 వరకు బిజెపి లీగల్సేల్ కన్వీనర్ గా 2006 నుంచి 2010 వరకు జాతీయ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్గా 2007 నుంచి 2009 వరకు ఉమ్మడి రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధిగా పనిచేశారు. వివాదారహితుడు కావడంతో పార్టీలోని అందరినీ కలుపుకుపోతూ సమన్వయంగా ముందుకు సాగుతూ పార్టీని ఒక తాటిపై నడిపిస్తారని అభిప్రాయంతోనే జాతీయ పార్టీ అధిష్టానం రామచందర్రావుకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించిందని ఉమ్మడి నల్గొండ జిల్లాలోని బిజెపి పార్టీ శ్రేణులు అంటున్నారు. ఆయన నాయకత్వంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాలలో ఒంటరి పోరు చేసి విజయం సాధించే దిశగా పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తుందని స్పష్టం చేస్తున్నారు. రాజకీయ చతురత, నైపుణ్యాలు కలిగిన రామచందర్రావు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం శుభ పరిణామం అంటున్నారు. జాతీయ పార్టీ అధిష్టానం సరియైన సమయంలో మంచి నిర్ణయం తీసుకుందని పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను జరగబోయే స్థానిక ఎన్నికలలో విస్తృత ప్రచారం చేసేందుకు బిజెపి ఇప్పటినుంచే సన్నద్ధమవుతుంది. విద్యార్థి దశ నుంచి రాజకీయాలలో చురుకైన పాత్ర వహించిన రామచందర్రావు వివిధ పార్టీ హోదాలలో పనిచేసే రాజకీయ పరిణితి చెందడంతో పార్టీని మరింత ముందుకు తీసుకపోవడంతో పాటు ఎన్నికల్లో పార్టీ ఆధిక్యతను నిలుపుతారనే నమ్మకాన్ని విశ్వాసాన్ని ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పార్టీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఒంటరి పోరు చేసి మెజార్టీ సీట్లు గెలుచుకుంటేనే రానున్న శాసనసభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు సాధించే అవకాశాలు ఉంటాయి. రాష్ట్ర కమల దళపతి పై పార్టీ జాతీయ అధిష్టానము పెద్ద బాధ్యతను పెట్టింది. సదరు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు నూతన కమల దళపతి వ్యూహాత్మకంగా అడుగులు వేయనున్నారు.

## రెండున్నర నెలల్లో 1500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేశాం

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 2025 ఏప్రిల్ 17 న చార్జి తీసుకున్నదని, తనతో పాటు, మరో ఇద్దరు సభ్యులు కమిషన్ లో ఉన్నారని, రాష్ట్రంలో ఎక్కడైనా మానవ హక్కులు ఉల్లంఘన జరిగినప్పుడు ఆన్లైన్ ద్వారా లేదా రాతపూర్వకంగా దరఖాస్తు ఇస్తే వాటిని పరిశీలించి వాటిపై పూర్తి విచారణ చేసిన తర్వాత చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విచారణ అనంతరం అవసరమైతే ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు. వర్కర్స్ కు జీతాలు చెల్లించకపోవడం , వారి హక్కులకు, స్వేచ్ఛకు, సమానత్వానికి ఆటంకం కలిగడం, ఇలాంటివన్నీ మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తాయని, వీటిపై ఫిర్యాదులు వచ్చినప్పుడు స్పందించడం జరుగుతుందన్నారు. కమిషన్ ఛార్జ్ తీసుకున్న సమయంలో 11,500 కేసులు పెండింగ్ లో ఉన్నాయని, గడచిన రెండున్నర నెలల కాలంలో 1500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. కొన్ని సుమోటో కేసులు సైతం తీసుకోవడం జరుగుతుందని ,అలాగే బాధితుల తరఫున ఇచ్చే దరఖాస్తులను సైతం కమీషన్ స్వీకరిస్తుందన్నారు. ముఖ్యంగా విద్య,వైద్య తదితర సంస్థలను సందర్శించి సరైన విధంగా అమలవుతున్నది ,లేనిది పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. మానవ హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మానవ హక్కుల కమిషన్ చర్యలు తీసుకుంటుందని, ప్రతి ఒక్కరికి మంచి విద్య, వైద్యం, సమానత్వం అందాల్సిన బాధ్యత రాజ్యాంగ ప్రకారం ఉందని ఆయన తెలిపారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రత్యక్షంగానీ ,పరోక్షంగా ని చేసిన మొదటి తప్పుకు రూపాయలు పది వేలు జరిమానా, మూడు ్నసవంత్సరాలు జైలు శిక్ష , రెండవ సారి తిరిగి తప్పు చేస్తే ఐదు సంవత్సరాలు జైలు శిక్ష 50 వేలు జరిమానా విధించబడుతుందని కలెక్టర్ హెచ్చరించారు.లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టము నిబంధనలు ఉల్లంఘించిన స్కానింగ్ సెంటర్ల పై తీసుకోనున్న చర్యలపై, అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.. లింగ నిర్ధారణ ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 8074261809 గల గోడ పత్రిక ను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేస్తూ డాక్టర్స్ అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,అడిషనల్ డి సి పి లక్ష్మి నారాయణ, జిల్లా వైద్య అధికారి మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సమాజంలో అత్యంత పవిత్రమైన, కీలకమైన వృత్తి వైద్య వృత్తి

(మొదటి పేజీ తరువాయి..)



జ్ఞాపికలతో సన్మానించి మాట్లాడుతూ ఆపద సమయంలో ప్రజలందరికీ ఆపద్బాంధవుడిలా కనిపించే వైద్యులను ప్రజలు ఎంతగానో గౌరవిస్తారని, ఆరోగ్యమే మహా భాగ్యమని మనిషికి ఎంత సంపద ఉన్నా దాన్ని అనుభవించే ఆరోగ్యం లేకపోతే అదంతా వృధా అని, అనారోగ్యంతో బాధపడే వారిని ప్రమాద స్థితి నుంచి కాపాడే శక్తి కేవలం వైద్యునికే ఉందని అన్నారు. డాక్టర్ వృత్తిని ఇతర వృత్తులతో పోల్చుకోలేమని తెలిపారు. డాక్టర్లు సమాజానికి ఎంతో విలువైన సేవలు అందిస్తారని, మానవతా దృక్పథంతో చేసే పవిత్రమైన వృత్తి లో డాక్టర్లు ఉండడం వారి అదృష్టమని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న డాక్టర్లు మంచి సేవలు అందిస్తున్నారని కితాబునిచ్చారు. ఈ సేవలను ఇలాగే కొనసాగించడమే కాకుండా, మానవత్వాన్ని స్పృశించే విధంగా సేవలందించాలని కోరారు. భవిష్యత్తులో జిల్లా ప్రజలకు ఇంకా మంచి వైద్య సేవలు అందించి అందరి మన్ననలను పొందాల్సిందిగా ఆమె కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఇతర డాక్టర్లు ఉన్నారు.

# జూలై 9, 10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, జూలై 1 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9, 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి



సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 05 ఏళ్ల పిల్లల ఆధార్లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కొన్ని వివరాలు ఆన్లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్లైన్లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## డాక్టర్ రాఘవేంద్ర, అమృత డాక్టర్ సేవలు అభినందనీయం

*హాలియా, ప్రభాతవార్త, జూలై 1:*



హాలియాలో గత పది సంవత్సరాల నుంచి వైద్య సేవలందిస్తున్న బ్రైట్ స్మైల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ జలపాటి రాఘవేంద్ర చిన్నపిల్లల డాక్టర్ రామావత్ అమృత్ సేవలు అభినందనీయమని ఎంఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మందా నర్సిరెడ్డి, పిఆర్టియు రాష్ట్ర నాయకులు మందా సైదులు రావు గౌతమ్ లు అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ జలపాటి రాఘవేంద్రను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో గత పది సంవత్సరాల క్రితం దంత వైద్యశాల ఏర్పాటు చేసి అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పిఆర్టియు మండల బాధ్యులు నెమలి వెంకట్ రెడ్డి, పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి చెన్ను వెంకట్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, జూలై 1:*



ఇటీవల ప్రమాదానికి గురై, శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వర్ర వెంకట రెడ్డి గంగాభవానిలు పరామర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.

## గడ్డం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ

*నల్లగొండ, ప్రభాత వార్త, జూలై 1 :*



నల్గొండ గడ్డం శ్రీనివాస్ రెడ్డి తండ్రి గడ్డం నర్సిరెడ్డి జ్ఞాపకార్థం లైన్స్ క్లబ్ ఆఫ్ నలగొండ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు మంగళవారం అల్పాహార వితరణ నిర్వహించారు. కుటుంబ సభ్యులు గడ్డం భారతి, శ్రీనివాస్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, కమిటీ సభ్యులు నిమ్మల పిచ్చయ్య, సింహాద్రి, కోడి సతీష్ కుమార్, ఎల్వి యాదవ్, సభ్యుల తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్లబ్ సభ్యులు అల్పాహార వితరణ చేసిన వారిని అభినందించారు.

## తిప్పర్తి లో ప్రభుత్వ కళాశాలలో దరఖాస్తులు ఆహ్వానం

*తిప్పర్తి జూలై 1 ప్రభాత వార్త*

తిప్పర్తి మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన ప్రభుత్వ ఇంటర్ జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నా మని కళాశాల ప్రిన్సిపాల్ డి. రాజశేఖర్ అన్నారు ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ. బైపిసి. హెచ్ఈసి .సిఇసి. గ్రూపులలో సీట్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు ఆయా గ్రూపులలో చేరే విద్యార్థులకు నేరుగా కళాశాలలో సంప్రదించాలని సూచించారు

## సిఎంఆర్ చెక్కుల పంపిణీ

*నిడమనూరు ప్రభాతవార్త జులై 1*



నిడమనూరు మండలంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం చెక్కుల పంపిణీ చేశారు. మంగళవారం 5 లక్షల 88 000/ రూపాయల విలువచేసే సీఎంఆర్ చెక్కులను మండలంలో 13 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ శ్రీనివాస్ రెడ్ మొల్కా శ్రీనివాస్ రెడ్డి, కేశవరెడ్డి, బాలు, రాట్ల కోకియ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*డిండి,జూలై 1, ప్రభాతవార్త*



డిండి పట్టణానికి చెందిన కంపిలి రాములమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. ముదిరాజ్ మహిళా సంఘం సభ్యులు ఆమె కుటుంబాన్ని పరమర్శించి రూ.7వేల 500ల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కటికర్ల నీల, తవిటి మణెమ్మ, మాడిశెట్టి బాలకిష్టమ్మ, పోలం నారమ్మ, తవిటి అంజలి తదితరులు పాల్గొన్నారు.

## పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జడ్పీ సీఈవో శ్రీనివాసరావు



*కట్టంగూర్, జూలై 1, ప్రభాతవార్త,*

కట్టంగూరు మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ప్రక్కన డ్రైన్ అండ్ సోక్ పిట్ మార్కింగ్ పనిని జడ్పీ సిఈవో శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న 26 సోక్ పిట్స్ త్వరితగతిన పూర్తి కావాలని సూచించారు. డ్రైనేజీ నుండి వచ్చే మురుగునీరు వృధాగా బయటకు వెళ్లి బురదమయం కాకుండా సోక్ పిట్స్ ఉపయోగ కరంగా ఉంటుందనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పెరుమాళ్ళ జ్ఞానప్రకాశరావు, మండల ఇన్చార్జి ఎంపీఓ చింతమల్ల చలపతి, ఏపీవో కడెం రామ్మోహన్, కట్టంగూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## చిట్టీలు మోసం చేసిన కేసులో నలుగురు నిందితుల అరెస్ట్

మిర్యాలగూడ టూ టౌన్ సీఐ రామ నరసయ్య



**మిర్యాలగూడ. జూలై I ప్రభాతవార్త** అధిక వడ్డీలు, అక్రమ చిట్టిల పేరిట మోసాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సోమ నరసయ్య వివరాలను వెల్లడించారు. మిర్యాలగూడ పట్టణం శాంతినగర్ కు చెందిన సైదిరెడ్డి, కటికం వెంకటరెడ్డి, ముత్తిరెడ్డికుంటకు చెందిన మామిళ్ళ వెంకన్న, రాంనగర్ కు చెందిన గుణగంటి జానయ్య లు గత కొంతకాలంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో చిట్టిల పేరుతో పలువురిని మభ్యపెట్టి మోసానికి పాల్పడినట్లు తెలిపారు. దీనితో పాటు అధిక వడ్డీ ఆశ చూపి 42 మంది బాధితుల నుండి సుమారు రూ. 1.50 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు సిఐ తెలిపారు. బాధితులు తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగ ఐపి పెట్టే ప్రయత్నం చేసినట్లు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 46 చిట్టి పుస్తకాలు, 50 ప్రాంసరీ నోట్లు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు రాంబాబు, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## విద్యుత్ ఘాతానికి గేదెలు మృతి



**నడిగూడెం, జూలై I, ప్రభాతవార్త:** మండలంలోని నారాయణపురం గ్రామంలో మంగళవారం విద్యుత్ ఘాతానికి మూడు గేదెలు మృతి చెందాయి. మన్నెం వీరారెడ్డికి చెందిన రెండు గేదెలు మృతి చెందాయి. వీటి విలువ లక్ష రూపాయల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. అదేవిధంగా అట్టూరు నారాయణరెడ్డి కి చెందిన ఒక గేదె విద్యుత్ ఘాతానికి మృతి చెందింది. గేదె విలువ 40 వేల రూపాయలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. గ్రామ వెలపల వ్యవసాయ భూముల్లో మేత మేసేందుకు గేదెలు వెళ్లగా తెగిపడి ఉన్న విద్యుత్ తీగలను తాకటంతో అక్కడికక్కడే మృతి చెందాయని బాధిత రైతులు తెలిపారు. సోమవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు విద్యుత్ తీగలు వ్యవసాయ భూమిలో తెగిపడ్డాయి. దీంతో ఈ ప్రమాదము సంభవించింది. విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షి ంచారు. నష్టపరిహారము అందజేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## నరసింహారెడ్డిని సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు

*చిట్యాల, జులై 1, ప్రభాతవార్త*



మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టి ఉద్యోగ విరమణ చేసిన చిట్యాల లయన్స్ క్లబ్ సభ్యుడు కోమటిరెడ్డి నరసింహారెడ్డిని క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్, కార్యదర్శి రేగుల గడ్డ నరసింహ, జిల్లా క్యాబినెట్ మెంబర్ వాస రామ్మోహన్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, అవినీని రమణయ్య చౌదరి, బుస్స శ్రీనివాస్, గంగాపురం భాస్కర్, పందిరి రమేష్, ఏర్పుల పరమేష్, రంగా వెంకటేశ్వర్లు, కోనేటి ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

*కోదాడ, జులై 1, ప్రభాతవార్త:*

భారతరత్న డాక్టర్ బి సి రాయ్ జయంతి పురస్కరించుకొని మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని అవోపా, జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు పట్టణంలోని ఆర్యవైశ్య వైద్యులను ఘనంగా సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్య వైద్యులు తమ వృత్తిలో



నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ కుల మతాలకు అతీతంగా



సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు తమ సేవలను అందించాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన వైద్యులు డాక్టర్ నాగు బండి శ్రీనివాసరావు డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర డాక్టర్ వంగవీటి కళ్యాణి డాక్టర్ నాగబండి పూర్ణిమ లను శాలువాలు బొకేలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా చార్టెడ్ అకౌంటెంట్స్ డే ను పురస్కరించుకొని పట్టణానికి చెందిన స్వామి వెంకటేశ్వర్లు, కనమర్లపూడి రఘు, పత్తి నరేందర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమాలలో కోదాడ అవోపా అధ్యక్షులు



ఇమ్మడి రమేష్, ఓరుగంటి శ్రీనివాసరావు, స్వామి శ్రీనివాసరావు, స్వామి పుల్లయ్య, కొండ్లె రవికుమార్, వెంపటి వెంకటరమణ, ఇమ్మడి అనంత చక్రవర్తి, జిల్లా వైశ్య సంఘ నాయకులు గరినే శ్రీధర్, వంగవీటి శ్రీనివాసరావు, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి, ఓరుగంటి విజయలక్ష్మి శ్రీ, గరినే అనుపమ, డోకుపర్తి హైమావతి, బ్రాహ్మణులపల్లి భార్గవి, కనకమహాలక్ష్మి శ్రీ, చంద్రకళ, శ్వేత, సుప్రియ, స్వాతి ,మాధవి, వాసవి క్లబ్స్ బాధ్యులు సేకు శ్రీనివాసరావు, చల్లా విజయ శేఖర్, వెంపటి ప్రసాద్, గుడుగుంట్ల సాయి, బండారు శ్రీనివాసరావు, డోకుపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## నత్త నడకన ఫార్మర్ రిజిస్ట్రీ

*నడిగూడెం, జూలై 1, ప్రభాతవార్త:*

జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ నత్త నడకన సాగుతుంది. రైతాంగం వ్యవసాయ పనుల్లో నిమగ్నం కావడంతో రిజిస్ట్రీ ముందుకు సాగడం లేదు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో వివిధ పనుల్లో బిజీగా ఉన్నారు. రైతులు కూడా వ్యవసాయ పనుల్లో తల మునకలు కావడంతో రిజిస్ట్రీ నామమాత్రంగా కొనసాగుతుంది. జిల్లాలో 3,03,767 మంది రైతులు పట్టాదారు పాసుపుస్తకాలను పొందగా ఇప్పటివరకు 28.93!! మంది రైతులు తమ వివరాలను నమోదు చేసుకున్నారు. వ్యవసాయ రంగంలో రైతుల వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేయడానికి భూమి యాజమాన్యం పథకాల లభ్యత అనుసంధానం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని చేపట్టింది. మే 5 న నమోదు కార్యక్రమం ప్రారంభించారు. వివరాలను నమోదు చేసుకున్న రైతులకు ఆధార్ కార్డు మాదిరిగా 11 అంకెలతో కూడిన ఐడిని అందజేస్తారు. నమోదు కార్యక్రమం ప్రారంభం సమయంలో మందకోడిగా సాగినప్పటికీ ఆ తర్వాత నత్త నడకన నమోదు ముందుకు సాగుతుంది. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు బిజీగా ఉండడంతో నమోదు వెనుక పట్టు పట్టింది. ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులకు అందించే ఐడి కీలకం. దీని ద్వారానే కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన రైతుల పథకాలన్నీ అందుతాయి. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టే పంటల నమోదు కార్యక్రమంలో ఈ ఐడి తప్పనిసరి చేశారు. రైతులంతా తప్పనిసరిగా ఐడిని పొందాల్సిన అవసరం ఉంది. జిల్లాలో ఇప్పటివరకు 87,881 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ కింద వివరాలను నమోదు చేసుకున్నారు. అధికారులు వివరాల నమోదును వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## ఆయిల్ పామ్ తోటల సాగుతో అధిక ఆదాయం



*మునగాల జులై 1 ప్రభాతవార్త*

దీర్ఘ కాలం పంట అయినా ఆయిల్ పామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని పతంజలి ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో తోగరు శ్రీనివాస్ రావు వ్యవసాయ క్షేత్రం లో మేఘ ప్లాంటేషన్ కార్యక్రమం లో ఆయిల్ పామ్ మొక్కను నాటే కార్యక్రమం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థికగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు.ఎరువులు,అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/ చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు అందజేస్తున్నట్లు తెలి పారు. నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూర గాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని సూచిం చారు.. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్నాసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు.ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు సాయి, రైతులు తోగరు శ్రీనివాస్ రావు, వెంకటేశ్వర్ రావు తొ పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## నేలమర్రి లో నేడు విద్యుత్ అంతరాయం

*మునగాల జూలై 1 ప్రభాతవార్త*

నేలమర్రి విద్యుతంత్రయం వాటిలనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ వికాస్ తెలిపారు. నేలమర్రిసబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం జరగనున్నట్లు తెలిపారు. నేల మరి పరిధిలోని మరుసుకుంట తండా ,ఈదులవాగు తండా, మిట్ట గూడెం, కొలిశెట్టి గూడెం రామన్నగూడెం గ్రామాల కు వ్యవసాయానికి గృహాలకు విద్యుత్ సరఫరా ఆగనున్నట్లు తెలిపారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## కళ్యాణ మండపానికి విరాళం

*నడిగూడెం, జూలై 1, ప్రభాతవార్త:*

స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన భీరవల్లి సుధాకర్ రెడ్డి, హేమ దంపతులు రూ. 10,116 లు మంగళవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటరత్నం, కొండా వెంకన్న, వందనపు సూర్య ప్రకాష్ రావు, చెన్నూరు వెంకటేశ్వర్లు, మహేష్, శ్రీనివాసరావు, అప్పారావు, మోహన్ రావు, దయాకర్, ఉపేందర్, చంద్రమోహన్ పాల్గొన్నారు

## నేడు సుధా బ్యాంకులో రుణమేళ..

*కోదాడ, జూలై 1, ప్రభాతవార్త :*

పట్టణంలోని సుధా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో బుధవారం రుణమేళాను నిర్వహిస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి కొనుగోలు తో పాటు మరమ్మత్తులకు అవసరమైన రుణాన్ని, చేతి వృత్తిదారులకు, చిరు వ్యాపారస్తులకు కావలసిన రుణాలను, సొంత వ్యాపారం కలిగిన వారి స్టాక్ పై రుణాలను ఈ రుణమేళాలో అందించనున్నట్లు ఆయన తెలిపారు. డి టి సి పి అప్రూవల్ కలిగిన ఖాళీ స్థలాలపై సైతం రుణాలను అందించనున్నట్లు ఆయన తెలిపారు. రుణాలకు సంబంధించిన లీగల్, వాల్యుయేషన్ బ్యాంకు వద్దనే పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. రుణాలు కావలసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా డాక్టర్స్ డే



నడిగూడెం, జూలై 1, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నడిగూడెంలో మంగళవారం డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. భారతరత్న డాక్టర్ బి సి రాయ్ సేవలను స్మరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్షీ శ్రీ ప్రసన్న మాట్లాడుతూ వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది అన్నారు. వైద్యులుగా సేవలందించడం అదృష్టం అన్నారు. వివిధ జబ్బులతో బాధపడుతున్న వారికి పరీక్షలు, చికిత్సలు చేసి ప్రాణాలు కాపాడుతూ వైద్యులు అందిస్తున్న సేవలు ఎనలేనిది అన్నారు. ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న వారిని పట్టు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పల్లె దావకాన డాక్టర్ హరినాథ్ ,వైద్య సిబ్బంది గంగా, శైలజ, మహేష్, కృష్ణమూర్తి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపాల లో ఘనంగా డాక్టర్స్ డే

*మునగాల జులై 1 ప్రభాతవార్త*



మండల పరిధిలోని రేపాల ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్ సందర్భంగా రేపాల వైద్య సిబ్బంది డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తిలో సేవలు అందిస్తున్నందుకు తమకెంతో మానసిక సంతృప్తిని కలిగిస్తుంది అన్నారు.అన్ని రంగాల్లో కల్లా వైద్యరంగం ప్రజల ఆరోగ్య పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషించడం ఎల్లవేళల కృషి చేయనున్నట్లు తెలిపారు. తొలుత కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ల ను శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వినయ్ కుమార్, వైష్ణవి, ఆరోగ్య విస్తరణ అధికారి భాస్కర్ రాజు, హెల్త్ సూపర్వైజర్ జయమ్మ, హెల్త్ అసిస్టెంట్ లింగం. రామకృష్ణ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ



*నడిగూడెం, జూలై 1, ప్రభాతవార్త:*

విద్యార్థులకు ఇంటర్ బోర్డు సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని స్థానిక కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ అన్నారు. మంగళవారం కళాశాల ఆవరణలో విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై మంచి మార్కులు సాధించాలన్నారు. ప్రభుత్వము కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు జాన్ పాష, శ్రీధర్, మహేష్ కృష్ణ ,వీరన్న ,ఈశ్వర్ నాగరాజు, మదర్ ,శ్రీనివాస్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా నివారణా చర్యలు

*నడిగూడెం, జూలై 1, ప్రభాతవార్త:*

డయేరియా నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. వర్షాకాలం ప్రారంభం కావడంతో డయేరియా వ్యాధి సోకే ప్రమాదం ఉంది. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వర్షాకాలంలో డయేరియా సోకే ప్రమాదం ఉండడంతో ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకుంటున్నాయి. జూన్ 16న వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే అని ప్రారంభించింది. జులై 31 వరకు సర్వే నిర్వహించనున్నారు. మండలంలో 15 గ్రామాలు ఉన్నాయి. ఐదు సంవత్సరాల లోపు పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ఇంటింటి సర్వే చేస్తున్నారు. పిల్లలకు అతిసారా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి మందులను తీసుకోవాలని కోరుతున్నారు. జింకు టాబ్లెట్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్నారు. దేశవ్యాప్తంగా శిశు మరణాలను తగ్గించేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. డయేరియా లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచిస్తున్నారు. ఈనెల 31 వరకు సర్వేను చేపట్టి పూర్తిస్థాయిలో డయేరియా నివారణకు కృషి చేస్తున్నారు.

## వైద్యులు ప్రాణదాతలు

బీబీనగర్, జూలై 1 (ప్రభాతవార్త):
సమాజంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించి పునర్ జన్మ ప్రసాదించే వైద్యులు దైవ సమానులేనని, వైద్యులు ప్రాణదాతలు అని లిటిల్ బర్డ్స్ హై స్కూల్ కరస్పాండెంట్ మల్లగారి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ హై స్కూల్ కరస్పాండెంట్ మల్లగారి శ్రీనివాస ఆధ్వర్యంలో, పాఠశాల ప్రిన్సిపాల్ కాశీ విశ్వనాథ్ పర్యవేక్షణలో జాతీయ వైద్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉష్కోదయ ఆసుపత్రి అధినేత డాక్టర్ సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛని అందజేశారు. నేటి సమాజంలో డాక్టర్ పాత్ర మరువలేనిదని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులలో వైద్యులు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. మానవ



రూపంలో ఉన్న దేవుళ్ళు డాక్టర్లు అని కొనియాడారు. జీవితంలో ప్రతి ఒక్కరికి ఎప్పుడో ఒకప్పుడు వైద్యుల అవసరం వస్తుందని, చిన్న జ్వరం నుండి పెద్ద శస్త్ర చికిత్స వరకు ఏదో ఒక దశలో మన ప్రాణాలను కాపాడే వ్యక్తులుగా నిలుస్తారని అన్నారు. అలాంటి బాధ్యతాయుతమైన వృత్తిని చేపట్టిన డాక్టర్లకు కృతజ్ఞతలు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పన పై ప్రత్యేక దృష్టి

భువనగిరి, జూలై 1 (ప్రభాతవార్త):
హుస్నాబాద్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మౌలిక సదుపాల కల్పనకు ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అన్నారు .మంగళవారం ఆయభువనగిరి మండల పరిధిలోని హుస్నాబాద్ కాలనీ లో బస్వాపురం రిజర్వాయర్ ప్రాజెక్టులో ముంపుకి గురైనా బిఎన్ తిమ్మాపురం గ్రామస్తులకు కేటాయించిన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో కలిసి పరిశీలించారు. కాలనీకి కావాల్సిన అన్ని సదుపాయాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. గ్రామస్తుల కోరిన విధంగా కొత్త రోడ్డు సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కాలనీలో త్వరగా



మంచి నీటి, రోడ్డు, డ్రైనేజీ వంటి సదుపాయలు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ట్రస్మా జిల్లా కమిటీ

భువనగిరి రూరల్ జూలై 1 (ప్రభాతవార్త
:నూతనంగా ఎన్నికైన (ట్రస్మా) జిల్లా గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్య సంఘం సభ్యులు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయం లో భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై చర్చించారు. జూలై రెండో శనివారం భువనగిరిలో నిర్వహించనున్న విద్యా సదస్సు కు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, జిల్లా అధ్యక్షులు పాలకూర వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, తుంగతుర్తి రంగారావు, కోశాధికారి పాండు, సింగన బోయిన సత్యనారాయణ, పూర్ణచందర్, కసుల వెంకన్న



కాట చిన్నప్ప, చిన్నన్ సురేష్, తోటకూర యాదయ్య పోచంపల్లి చారి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యాస భుజంగారెడ్డి వర్ధంతి

బీబీనగర్, జూలై 1 (ప్రభాతవార్త):




మండల కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తా వద్ద బిజెపి సీనియర్ నాయకులు వర్ధంతి వేడుకలను బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్ లతోపాటు బిజెపి శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి లో దీర్ఘకాలం పనిచేసిన సీనియర్ నాయకులు యాస భుజంగారెడ్డి అని కొనియాడారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించిన మహా నాయకుడు అని, ఆయన ఆశయాల కోసం బిజెపి శ్రేణులు పనిచేయాలని అన్నారు. అనంతరం ఎయిమ్స్ ఆసుపత్రిలో యాస బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, మాజీ మండల అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు వేల్పంకి విజయభాస్కర్ రెడ్డి, పాదం శ్రీశైలం, తోట వెంకటేష్, మిట్ట వెంకటేష్ గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు బిట్ల రవి, తంతరపల్లి అమర లింగం గౌడ్, వినోద్ కుమార్, అంబటి నరసింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు కరెంట్ కష్టాలు

భువనగిరి రూరల్ జూలై 1 (ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్వంత స్థలాలు కల్గి ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఉచితంగా అందించి సుమారు 60 గజాల స్థలంలో ఒక హాల్, వంటగది, బెడ్రూం, అటాచ్డ్ బాత్ రూం నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్రంలో పేదరికంతో పూరి గుడిసెల్లో, రేకుల షెడ్డుల్లో, చాలా కాలంగా కిరాయి ఇండ్లల్లో ఉంటున్న వారిని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులుగా గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల సంక్షేమ పథకాన్ని అందిస్తుంది. అధికారులు గుర్తించిన చాలా మంది లబ్దిదారులు ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలబ్దిదారులు గృహ విద్యుత్ మీటర్ల నిమిత్తం అధికారులను సంప్రదిస్తే విద్యుత్ శాఖ అధికారులు కమర్షియల్ మీటర్లు తీసుకోవాలని, ఇంటి స్థలానికి సంబంధించి డాక్యుమెంట్ ఉంటే 4050రు డిడి తీయాలని, నోటరీ డాక్యుమెంట్స్ ఉంటే రూ 7250/ డీడీ తీయాలని విద్యుత్ అధికారులు చెబుతుండడంతో లబ్దిదారులకు కొత్త కష్టాలు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా ఈ విషయంపై స్థానిక శాసనసభ్యులు స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి డొమెస్టిక్ విద్యుత్ మీటర్లు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల కోరారు. ఈ సందర్భంగా వినియోగదారుల సంఘం సభ్యులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందిస్తుంటే , మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు ఇందిరమ్మ లబ్దిదారులు కమర్షియల్ మీటర్లు తీసుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు గృహ అవసరాల విద్యుత్ ( డొమెస్టిక్) కేటగిరీ 1 కింద ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణదారులకు సాంక్షన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# భువనగిరి వార్త



## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణ పనులను పరిశీలన

బీబీనగర్, జూలై 1 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు మంగళవారం జడ్పీ సీఈవో శోభారాణి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో శోభారాణి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కావలసిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులను అన్ని విధాల ఆదుకుంటాం

భువనగిరి రూరల్ జూలై 01 (ప్రభాతవార్త



:బస్వాపురం భూనిర్వాసితులకు కేటాయించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలో మంగళవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేసి బాధితులకు అందజేయాలని ఆదేశించారు. లబ్దిదారులతో మాట్లాడుతూ కాలనీలోని డ్రైనేజీ, సీసీ రోడ్లు పూర్తిచేసి త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, గ్రంథాలయ చైర్మన్ అఫీస్ చిస్తి, పోత్నక్ ప్రమోద్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేష్, బర్రె జహంగీర్, తంగళ్ళపల్లి రవికుమార్, ఈరపాక నరసింహ, కైరం కొండ వెంకటేష్, మంగ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మని ఇస్తాడు

భువనగిరి రూరల్ జూలై 1 (ప్రభాతవార్త



:అంతర్జాతీయ డాక్టర్ దే సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న 21 మంది వైద్యాధికారులను రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పలుగుల ఆగేశ్వర్ మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మనిస్తాడని అందుకే డాక్టర్లను దేవుళ్ళతో పోలుస్తారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని, రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఆస్పత్రి సూపరెంటెండ్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ పాండు నాయక్ లు మాట్లాడుతూ వైద్య వృత్తి తరపున రోటరీ క్లబ్ వారు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తవిటి నారాయణ, దేవేంద్ర చారి,శెట్టి బాలయ్య యాదవ్,మాజీ అధ్యక్షులు వందర్ శ్రీనివాసరావు, నరసింహ యాదవ్,లింగారెడ్డి,నిమ్మయ్య, జ్ఞాన ప్రకాష్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నెమూరి అశోక్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, రోటరీ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మొహర్రం ధర్మపోరాటానికి గుర్తు

*గట్టుప్పల్,1జులై,ప్రభాతవార్త:*

ముస్లింలు అత్యంత భక్తితో జరుపుకునే పవిత్ర దినం మొహర్రం ఆనందానికి, శోకానికి, త్యాగానికి ధర్మపోరాటానికి గుర్తుగా భావిస్తారు. మొహర్రం 10వ రోజు అశూరా అని పిలుస్తారు. ఇది 680ఏడిలో జరిగిన ఘోరమైన కర్బల యుద్ధాన్ని జ్ఞాపకం చేసుకుంటూ షియా ముస్లింలు విశేషంగా పాటించేవారు. ప్రవర్త మహ్మద్ సలల్లాహు అలైహివసల్లం మనవడైన ఇమామ్ హుసైన్(రజి) న్యాయపోరాటానికి నిలబడ్డ గొప్ప నాయకుడు, ప్రవక్త మహమ్మద్ వారి కుటుంబానికన అహ్లుల్ బైత్‌గా గౌరవిస్తారు. హుస్సేన్ దుర్మార్గ పాలన సాగిస్తున్న ఖలీఫా యజీద్ బిన్ ముఆవియ్యా అధికారాన్ని అంగీకరించకుంఆ ధర్మానికి నిలబడ్డారు. ఆయన తన కుటుంబంతో కలిసి కరబల అనే ప్రదేశానికి చేరకున్నప్పుడు యజీద్ సేనలు వారిని ముట్టడి చేసి నీటి సరఫరాలను పూర్తిగా నిలిపివేశాయి. మూడు రోజులపాటు నీరులేని తీవ్ర పరిస్థితుల్లో కూడా హుసైన్ తలవంచలేదు. అఖరికి ఆశూరా రోజున మొహర్రం 10వ తేదీన హుసైన్ సహా ఆయన అనుచరులు 72మంది అమరులయ్యారు. ఆయన చిన్న బిడ్డ అలీ అస్గర్‌కూడా బాణానికి బలయ్యాడు. హుసైన్ తలనరికి దాన్ని దమస్కస్ రాజధానికి పంపినట్లు చరిత్ర చెబుతుంది. ప్రతి సంవత్సరం మొహర్రం సందర్భంగా, ముఖ్యంగా షియా ముస్లింలు అశ్రునయనాలతో మజ్లిస్‌లు, మాతమ్‌లు నిర్వహిస్తారు. వారి బాధను తెలియజేస్తూ తమ గుండెకు తన్నుకుంటారు. కొన్నిచోట్ల రక్తస్రావం జరిగేలా తలపై, పిన్నలపై గాయాలు చేసుకుంటారు. ఇది వారి త్యాగానికి నివాళిగా



భావిస్తారు. మాటలకంటే గొప్పగా నిలిచిన ధర్మం హుసైన్‌పోరాటం ఒక నిర్బంధ బలాన్ని కాకుండా సత్యంకోసం బలిదానం చేయాలన్న విలువను చెబుతుంది. ఆయన జీవితానికి అర్థం జీవించడంలోకాదు ధర్మానికి మరణించడంలో ఉన్న గొప్పదనం. మొహర్రం అనేది ఉత్సవం కాదు. ఇది త్యాగానికి ,ధైర్యానికి ధర్మానికి నిలువెత్తు నిదర్శనం. ఈ రోజు మతాన్ని మించిన మానవతావిలువలు ప్రాచుర్యంలోకి వస్తాయి. హుసైన్ త్యాగం అన్ని కాలాల్లోనూ సత్యానికి నిలిచే శిఖరంగా నిలుస్తుంది.

# ప్రభుత్వ ఆసుపత్రుల సర్వేలను జయప్రదం చేయండి

*మర్రిగూడ,1జులై,ప్రభాతవార్త:*

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, మందుల కొరత, డాక్టర్ల కొరత తీర్చాలని పిహెచ్‌సి స్థాయిలో ఉన్న సమస్యలను వెలికి తీయడానికి అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఒకరోజు సమగ్ర సర్వేలు నిర్వహించనున్నట్లు, సర్వేలో పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. మంగళవారం మర్రిగూడ మండల కేంద్రం రాజపేట తండాలో ఐద్వా ఆధ్వర్యంలో



సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వసతులు కల్పించాలని, ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యం దోపిడి, నిర్లక్ష్యానికి గురై అపనమ్మకం ఏర్పడిందని, ఈ అపవాదును తొలగించడానికి ఐద్వా తరుపున కృషి చేయన్నుట్లు తెలిపారు. ప్రజలకు చిత్తశుద్ధితో మెరుగైన వైద్యం అందించాలన్నారు. నూతన టెక్నాలజీతో వైద్య పరీక్షలు విరివిగాచేయాలన్నారు. సమగ్ర సర్వేలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఐద్వా కార్యదర్శి దామెర లక్ష్మి, నాయకురాలు కొడదల కల్పన, కేశబోయిన యాదమ్మ, బుజాలు ,సోనా, లలిత, వెంకమ్మ, లక్ష్మి, రామలమ్మ, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బదిరుల పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్,నోట్‌బుక్స్ అందజేత

*కొండమల్లేపల్లి,1జులై,ప్రభాతవార్త:*

శ్రీవాత్సల్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో బదిరుల పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఫౌండేషన్ అధ్యక్షురాలు జయమాధురి, జనరల్ సెక్రటరీ అబ్బూరి హృతిక్, ఎగ్జిక్యూటివ్ కోళ్ల సుజాతలు బ్యాగ్స్, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షురాలు మాట్లాడుతూ సమాజంలో అంగవైకల్యం ఉన్న విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని మూగ, చెవిటి, అంధ విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించడం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. వారికి చదువుపై ఆసక్తి కలిగేలా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని పాఠశాల అధ్యాపక బృందానికి సూచించారు. విద్యార్థులకు బ్యాగ్స్, బుక్స్, పెన్స్ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పిఏసిఎస్ సిఈవో పల్లా తిరుపతిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్‌కుమార్, ఇన్చార్జ సురేష్‌కుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్ చంద్రయ్య, ఆఫీస్ ఇంచార్జ సైదా, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

*మర్రిగూడ,1జులై,ప్రభాతవార్త:*




9న దేశవ్యాప్తంగా ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల సమస్యలకు పరిష్కారంకోసం నిర్వహించే సమ్మెను జయ ప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. మర్రిగూడ మండల పిహెచ్‌సిలో ఆశావర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం సమ్మెనోటీసును మెడికల్ ఆఫీసర్ శాలినికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు, 12గంటల పనివిధానం రద్దు, 29కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్లను మూడవతరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించేవరకు పదవి విరమణ ఉండరాదని వివిద డిమాండ్‌లపై సమ్మె చేసి సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి జంపాల వసంత, పగడాల బాలమణి, రామావత్8 లక్ష్మి, విజయ బోయపెల్లి ఏరుకొండ రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.


## అనంతుల భిక్షమయ్య మృతి బాధాకరం

*చింతపల్లి,1జులై,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన అనంతుల భిక్షమయ్య మృతి బాధాకరమని బిఆర్‌ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం గొల్లపల్లి గ్రామంలో భిక్షమయ్య అంతిమయాత్రలో పాల్గొని, మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్‌కు చెందిన నిర్మాణంలో ఉన్న భవనం కూల్చివేత



*చండూరు,1జులై,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపల్ కేంద్రంలోగల మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్నకు చెందిన నిర్మాణంలో ఉన్న భవనాన్ని మున్సిపాలిటీ అధికారులు మంగళవారం ఉదయం కూల్చివేయడాన్ని స్థానికంగా సంచలనం సృష్టించింది. మున్సిపాలిటీ కమీషనర్ ఎస్. మల్లేశం మాట్లాడుతూ భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని, అందువల్ల కూల్చివేయడం జరిగిందని తెలిపారు. భవన యజమాని హైకోర్టుకు ఆర్‌డిఎంలో వేసిన పిటీషన్ కోర్టులు కొట్టివేశాయన్నారు. మున్సిపాలిటీలో మరో నిర్మాణానికి కూడా అనుమతులు లేవని, కూల్చివేతకు అనుమతి రాగానే చర్యలు తీసు కుంటామని తెలిపారు. మున్సిపాలిటీలో అనుమతిలేకుండా ఎలాంటి నిర్మాణా లు చేపట్టినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యం

*చండూరు,1జులై,ప్రభాతవార్త:*



2సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువచేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా. కోడి శ్రీనివాస్ దంపతులు గత సంవత్సరం జనవరి 1వ తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం మంగళవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 19నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తమ జీవితాంతం ఫౌండేషన్‌ద్వారా ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీతోపాటు మరిన్ని సేవాకార్యక్రమాలు చేస్తూ సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తూ, ఏ ఆసరాలేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమన్నారు. ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. గాంధీజీ విద్యాసంస్థలద్వారా తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజుతో విద్యనందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కోడి శృతి, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, జెల్ల వివేక్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## సగర సంఘం నూతన ఎన్నిక



*చండూరు,1జులై,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీ సగర సంఘం నూతన కార్యవర్గాన్ని నల్లగొండ జిల్లా సగరసంఘం ఆధ్వర్యంలో ఎన్నిక చేశారు. చండూరు మున్సిపాలిటీ సగరసంఘం అధ్యక్షుడిగా వడ్డేపల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కల్లెట్ల శంకరయ్య, కోశాధికారిగా కల్లెట్ల శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లెట్ల మారయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగూరి కరుణాకర్, సగర సంఘం పెద్దలు కల్లెట్ల పెద్ద మారయ్య, చండూరు పట్టణ మాజీ అధ్యక్షుడు గంట వెంకన్న, నేర్లకంటి సుధాకర్, కొలుగురి రామకృష్ణ, పెండెం వెంకటేష్, కల్లెట్ల వెంకన్న, రాజు, నాగరాజు, శ్రీకాంత్, నర్సింహ, పాల్గొని నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సామాజిక ఆర్థిక సమానత్వానికి పోరాడుదాం



*చండూరు,1జులై,ప్రభాతవార్త:*

సామాజిక ఆర్థిక సమానత్వంకై పోరాదాం. మహిళలపై హింసను వ్యతిరేకిద్దామని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. చండూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగి భారత జాతీయ మహిళాసమాఖ్య మునుగోడు నియోజకవర్గ జనరల్‌బాడీ సమావేశంను మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ సత్యం, భారతజాతీయ మహిళాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఉస్తేల సృజన సంయుక్తంగా మాట్లాడారు. మాదగోని విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మహిళాసమాఖ్య మునుగోడు నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ గిరిరమ, మహిళా సమాఖ్య నియోజకవర్గ నాయకులు వల్లి, సత్తమ్మ, చంద్రకళ, రజిత, లావణ్య, యశోద, యాదమ్మ, తదితరులు ఉన్నారు.

# నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

*నకిరేకల్. ప్రభాతవార్త .జూలై 1*

నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో స్థానిక ప్రభుత్వ వైద్యులతోపాటు.. ప్రైవేటు డాక్టర్లను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వైద్యులను సన్మానించారు ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు అనంతరం రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు ప్రోగ్రాం చైర్మన్ గా బ్రహ్మదేవర రమేష్ వ్యవహరించారు ముఖ్యఅతిథిగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ వై మోహన్ రెడ్డి నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రాపోలు రఘునందన్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శోభారాణి క్లబ్ జిల్లా చైర్మన్ ఎర్ర శంభు లింగారెడ్డి సీనియర్ వైద్యులు డాక్టర్ ఆర్ వీరబ్రహ్మం క్లబ్ మాజీ అధ్యక్షుడు ప్రకాష్ రావు సెంటినియల్ క్లబ్




అధ్యక్షుడు కందాల ప్రేమ్నాద్ రెడ్డి కార్యదర్శి సూర్య చంద్రావు ఈ కార్యక్రమంలో ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి కందాల నారాయణరెడ్డి వరకాంతం నారాయణరెడ్డి గుండ్లపల్లి నారాయణ దేవరశెట్టి పెద్ద శ్రీనివాసులు ఆడెపు కృష్ణమూర్తి దుస్సా సత్యనారాయణ నామిరెడ్డి కృష్ణారెడ్డి ఉప్పల సంతోష్ సెంటీనియల్ క్లబ్ ప్రతినిధి రావిరాల అశోక్ క్లబ్ వివిధ హోదాలలో డాక్టర్లు ఉన్న వారితో పాటు గౌరవ సభ్యులు పాల్గొన్నారు వందన సమర్పణ సామంతపురి మురళి చేశారు

# మహిళా సంఘాల నూతన పదాధికారులకు శిక్షహాజరైన డిఆర్డీఓ వై.శేఖర్ రెడ్డి

*డిండి, జూలై 1, ప్రభాతవార్త*



గుండ్లపల్లి మండల మహిళా సమాఖ్యలో రెండు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమమునకు డిఆర్డీఓ ప్రాజెక్టు అధికారి వై. శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, మహిళల కు, వి.యల్.ఆర్, అద్దె బస్సులు, సోలార్ ప్లాంట్లు, డ్రోన్లు, ప్రమాద బీమా, లోన్ బీమా మరి సెర్ఫ్ (పేదరిక నిర్మూలన) అంశాలపై ప్రాజెక్టు అధికారి శేఖర్ రెడ్డి వివరించారు. అదేవిధంగా సంఘ బంధం వి.ఓ, ఓ.బి (అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి) పదాధికారుల శిక్షణలో వారి విధులు, బాధ్యతలు మరియు సామాజిక అంశాలు సంఘ జీవనోపాదుల పెంపుదలపై సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా డిఆర్డీవో శేఖర్ రెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో(శిక్షణ) యం.యస్. అధ్యక్షురాలు ఎనమల్ల అనిత, కార్యదర్శి జి. జయమ్మ, కోశాధికారి మహ్మద్ షబానా, ఎపియం పురు షోత్తం, సిసిలు యం.లక్ష్మయ్య, జి. వెంకటేశ్వర్లు, బి.ఆంజనేయులు, యన్.మల్లేష్, సెర్ఫ్ సీనియర్ సిఆర్పీలు ఎ.వజ్రమ్మ, బి. పూలమ్మ, అకౌంటెంట్ శారద, కంప్యూటర్ ఆపరేటర్ కె.పీటర్ వివిధ గ్రామాల పదాధికారులు హాజరయ్యారు.

# విద్యార్థులకు పెన్నులు జామెంట్రీ బాక్స్ పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు

*చిట్యాల, జులై 1,ప్రభాతవార్త*

మండలం కేంద్రంలోనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో చదువుకున్న 2006 07 పూర్వ విద్యార్థులు పెన్నులు జామెంట్రీ బాక్సులు పండ్లను మంగళవారం పంపిణీ చేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలకు బలోపితం చేయాలని పిల్లలను ఒక బంగారు భవిష్యత్తుకు ఎదిగేలా తీర్చిదిద్దడంలో పూర్తి సహ కారాలు అందిస్తామని తెలిపారు. ఇకముందు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్య



క్రమంలో ఉపాధ్యాయులు అంబటి సత్తయ్య, బాదం బిక్షపతి, సుధాకర్ రెడ్డి, శారద, సరిత సతీష్, చైతన్య, వెంకటేశ్వర్లు, 200607 పూర్వ విద్యా ర్థులు చిన్నపాక నాగరాజు, పాల రాకేష్, వంగాల మహేష్, జిట్ట శేఖర్, దమ్మాల నరేందర్, జడల మహేష్, కర్రే దేవేందర్, పాల శంకర్, తాజుద్దీన్, ఏర్పుల రాజు, అక్కెనపల్లి అనిల్, జిట్ట దశరథ, పెరుమాళ్ల జ్యోతి, కోళ్ల అశ్విని, బోలుగూరి నీలమ్మ తదితరులు ఉన్నారు.

# ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

*నార్కట్పల్లి ప్రబాతవార్త జులై 1*



నార్కట్ పల్లి శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గుండెపూడి జానకీరామశర్మ సహాయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహచార్యులు మరియు కార్తీక్ శర్మ, మణికంఠ చార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో భాగంగా స్వామి వారికి పంచామృత అభిషేకం, సిందూర లేపనం, ఆకు పూజ ,అష్టోత్తర శతనామావళి, పూజ, అర్చనలు నిర్వ హించారు. నార్కట్పల్లి మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న యాదవ్ పెళ్ళి రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పసునూరి దయాకర్, గడగోజు సత్యనారయణ, గణేష్, రమేష్ ,శ్రీనివాస్ ,భక్తులు , గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

*నార్కట్పల్లి ప్రభాతావార్త జులై 1*

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక దేశ వ్యాప్త సమ్మెకు,గ్రామీణ బంద్ను జయప్రదం చేయాలని నార్కెట్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శికి నోటీసు అందించారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయ్యన్న.అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను రాస్తూ కార్పొరేట్కు అనుకూలంగా వ్యవహరించడంతో కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,కేంద్ర ప్రభుత్వ ప్రజాకార్మిక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె,గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్షుడు మంద ఎల్లయ్య, మంద ఎల్లమ్మ,లింగాల యశోద, కందుకూరి పద్మ,మంద మారమ్మ,మేడి శ్రీను,మంద పరుశరాములు, కొండ వెంకన్న,శేపూరి యాదయ్య,కోసుల పద్మ,తదితరులు పాల్గొన్నారు .






# మూసి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు

*ప్రభాతవార్త కేతేపల్లి జూలై1*



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలోకి మూసి ప్రాజెక్టులోకి వరదనీరు చేరుతుంది, ప్రాజెక్టు పూర్తి నేటి మొత్తం 645 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 641.41 నీటిమట్టం 641.41 అడుగులకు వరద నీరు చేరుతుందని అధికారులు తెలిపారు, మొత్తం నీటి సామర్థం 461.41 అడుగులకు వరదనీరు చేరుతుందని అధికారులు తెలిపారు, మొత్తం నీటి సామర్థం 3.55 టీఎంసీలు నీరు నిలువ ఉందని వెల్లడించారు, ఇన్ ఫ్లో 68.78 క్యూసెక్కులుగా నీరు ఉందని ప్రాజెక్టు అధికారి ఏఇ మధు తెలిపారు.

# చెరుకుపల్లి కేజీబీపీ హాస్టల్ కి పనులు మంజూరు

*ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 1*



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలో ఈరోజు బి శ్రీనివాస్ రావు జిల్లా పరిషత్ సీఈవో నల్గొండవారు చెరుకుపల్లి గ్రామపంచాయతీ విజిట్ చేసి కేజీబివి హాస్టల్లో నిర్మించిన కమ్యూనిటీ సోకే ఫిట్స్, రోప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, నర్సరీ, సైడ్ డ్రైన్ చివర అండ్ పాయింట్ వద్ద నీరు నిలవకుండా కమ్యూనిటీ సోక్ హిట్స్ రెండు మంజూరు అయిన వాటిని వెంటనే ప్రారంభించి పనులు పూర్తి చేయమని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, పిఆర్ సంపత్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ ఫీల్డ్ అసిస్టెంట్ జానీ సబేగం తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

*చిట్యాల, జులై 1,ప్రభాతవార్త*




అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో పట్టణంలో డాక్టర్లను కాలువలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. లయన్ రవీందర్ గౌడ్ జనగామ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ జనరల్ సెక్రటరీ లయన్ నరసింహ గౌడ్ రేగులగడ్డ, జిల్లా క్యాబినెట్ మెంబర్ లయన్ రామ్మోహన్ వాస, లక్ష్మయ్య పొన్నం, రమేష్ పందిరి, వెంకటేశ్వర్లు రంగా, రమణయ్య చౌదరి అవినేని, లయన్ శ్రీనివాస్ బుస్సా, లయన్ ఎల్లయ్య కోనేటి, లైన్ పరమేష్ ఏర్పుల, లయన్ భాస్కర్ గౌడ్ గంగాపురం, లయన్ శ్రీనివాస్ నిమ్మనాగోటి లు ఉన్నారు.

# నేటి ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

*నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త జూలై0 1*

జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి ,రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీలు,ఎం ఎల్ సి లు, ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులు హాజరుకానున్న ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.మంగళవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించనున్న ఉదయాదిత్య భవన్ ను సందర్శించి డయాస్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యంగా సమీక్ష సమావేశానికి ఆయా జిల్లాల వారీగా సమీక్షించే అంశాలపై నోట్స్ తయారీ, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ , తదితర ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశం అనంతరం మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు 6 కోట్ల రూపాయల వ్యయంతో టిటిడిసి వద్ద నిర్మించిన నూతన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా అక్కడ అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని ఆమె ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో కలిసి నూతన ఎస్ ఈ కార్యాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. బుధవారం (2.7.2025) నాటి మంత్రుల



కార్యక్రమంలో భాగంగా మంత్రులు ఉదయం 8 గంటలకు నల్గొండ చేరుకుంటారని, ఉదయం 10:45 నిమిషాలకు జిల్లా కలెక్టర్ కార్యాలయఆవరణంలో ఉన్న ఉదయాదిత్య భవన్ చేరుకొని అక్కడ నల్గొండ, సూర్యాపేట ,యాదాద్రి భువనగిరి జిల్లాలకు సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. సమీక్ష అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు టీటీడీసీ వద్ద నూతనంగా నిర్మించిన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని, అనంతరం సాయంత్రం 4 గంటలకు తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్తారని ఆమె తెలిపారు.నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ బి.వెంకటేశ్వరరావు, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ ఫణిజా, గణేష్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పుణ్య,కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు .

# మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత శక్తి -"ఒరేయ్ సంజయ్ బంజేయ్ రా గంజాయి" షార్ట్ ఫిలిం టీంను అభినందించిన పోలీసు అధికారులు



*నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 1:*

నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సారధ్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసు శాఖ విస్తృతంగా, విరాటమైన కార్యా చరణను కొనసాగిస్తోంది. గంజాయి రహిత నల్గొండ జిల్లా"గా తీర్చి దిద్దేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత, మరియు ప్రజలలో మన్నించ దగిన చైతన్యాన్ని తీసుకువస్తున్నామంటే, దానికి కారణం - నల్గొండ పోలీసు విభాగం చూపిస్తున్న కట్టుదిట్టమైన కృషి అని పలువురు ప్రశంసిస్తున్నారు. నల్లగొండ పోలీసులు తమ సామాజిక బాధ్యతను కళ, అవగాహన, చట్టపరమైన చర్యలతో కలిపి తీసుకెళ్తున్న విధానం, రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. అదే విధంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని హెచ్చరిస్తూ, అవగాహన సృష్టించేందుకు నల్లమల రాగం బృందం రూపొందించిన "ఒరేయ్ సంజయ్ బంజేయ్ రా గంజాయి" అనే పాట రూపంలోని షార్ట్ ఫిలిం సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. ఈ సృజనాత్మక ప్రయత్నాన్ని నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి స్వయంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇలాంటి పాటల ద్వారా యువతలో చైతన్యం పెంచటం మాదకద్రవ్యాల నిర్మూలనలో కీలకంగా నిలుస్తుందనీ, నల్లమల రాగం బృందానికి శుభాకాంక్షలు చెప్పారు. అదే విధంగా, నల్గొండ వన్ టౌన్ సిఐ శ్రీ రాజశేఖర్ రెడ్డి.. మాట్లాడుతూ"సమాజంలో మార్పు తెచ్చే శక్తి యువత చేతిలో ఉంది. ఇటువంటి చైతన్యదాయక కార్యక్రమాలలో యువత ముందుంటేనే ఒక మత్తురహిత భవిష్యత్తు సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి కళాత్మక విన్యాసాలు మానవ విలువలను చాటడమే కాకుండా, యువతను మేల్కొలిపే శక్తిగా మారతాయని, నల్లగొండ యువత ఈ ప్రయోగంతో సమాజానికి ఒక గొప్ప సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ మహేష్, డైరెక్టర్ శివరాం గారు, లింగస్వామి, బ్లైండ్ సింగర్ మాల శ్రీ, అనిత, కొంగరి రమేష్, రాము, కురుమయ్య ,యాదయ్య, తిరుపతయ్య ,జంగయ్య ,కోటేష్ అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు రాజు, రాము, సంకటి వీరేశం, యోగి సేవా భారతి సభ్యులు శిరీష్ కుమార్, భీమనపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో పవిత్రమైన కీలకమైన వృత్తి వైద్య వృత్తి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 1 :** సమాజంలో అత్యంత పవిత్రమైన, కీలకమైన వృత్తి వైద్య వృత్తి అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆపద సమయంలో ప్రజలందరికీ ఆపద్బాంధవుడిలా కనిపించే వైద్యులను ప్రజలు ఎంతగానో గౌరవిస్తారని, ఆరోగ్యమే మహా భాగ్యమని మనిషికి ఎంత సంపద ఉన్నా దాన్ని అనుభవించే ఆరోగ్యం లేకపోతే అదంతా వృధా అని, అనారోగ్యంతో బాధపడే వారిని ప్రమాద స్థితి నుంచి కాపాడే శక్తి కేవలం వైద్యునికే ఉందని అన్నారు.డాక్టర్ వృత్తిని ఇతర వృత్తులతో పోల్చుకోలేమని తెలిపారు. జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో ఉత్తమ సేవలందించిన డాక్టర్లను శాలువా జ్ఞాపికలతో సన్మానించారు. డాక్టర్లు సమాజానికి ఎంతో విలువైన సేవలు అందిస్తారని, మానవతా దృక్పథంతో చేసే పవిత్రమైన వృత్తి లో డాక్టర్లు ఉండడం వారి అదృష్టమని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న డాక్టర్లు మంచి సేవలు అందిస్తున్నారని కితాబునిచ్చారు. ఈ సేవలను ఇలాగే కొనసాగించడమే కాకుండా, మానవత్వాన్ని స్పృశించే విధంగా సేవలందించాలని కోరారు. భవిష్యత్తులో జిల్లా ప్రజలకు ఇంకా మంచి వైద్య సేవలు అందించి అందరి మన్ననలను పొందాల్సిందిగా ఆమె కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ లు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఇతర డాక్టర్లు ఉన్నారు.

## విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఎంఈఓ కు వినతి

*దేవరకొండ, జులై 01, ప్రభాతవార్త:*




విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ మంగళవారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యం లో విద్యాశాఖ అధికారి మాతృనాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో వివిధ ఆకర్షణీయ పేర్లతో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యా వ్యాపారం కొనసాగిస్తున్నారన్నారు. విద్యాసంస్థల్లోనే టై, బెల్టు, షూ తదితర పేర్ల మీద విద్యార్థి తల్లిదండ్రులను దోపిడి చేస్తున్నారని అన్నారు. ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ, పరిమితికి మించిన స్థాయిలో విద్యార్థులను గొర్రెల మాదిరిగా ఎక్కించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి తదితర పాఠశాలను సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారు పొట్ల రాకేష్, జొన్నలగడ్డ చరణ్, రామవత్ సాయి, రామవత్ అనిల్, వంశీ తదితరులు ఉన్నారు.




## రెండున్నర నెలల్లో 1500 కేసుల ను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేశాం

**మానవ హక్కుల ఉల్లంఘన పై ఫిర్యాదు చేసే విచారించి చర్యలు తీసుకుంటాం..**

**రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్**



**నల్లగొండ, ప్రభాత వార్త, జులై 1 :** గడచిన రెండున్నర నెలల్లో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 1500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ తెలిపారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు వచ్చిన ఫిర్యాదులను మానవ హక్కుల కమిషన్ వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 2025 ఏప్రిల్ 17 న చార్జి తీసుకున్నదని, తనతో పాటు, మరో ఇద్దరు సభ్యులు కమిషన్ లో ఉన్నారని, రాష్ట్రంలో ఎక్కడైనా మానవ హక్కులు ఉల్లంఘన జరిగినప్పుడు ఆన్లైన్ ద్వారా లేదా రాతపూర్వకంగా దరఖాస్తు ఇస్తే వాటిని పరిశీలించి వాటిపై పూర్తి విచారణ చేసిన తర్వాత చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విచారణ అనంతరం అవసరమైతే ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు. వర్కర్స్ కు జీతాలు చెల్లించకపోవడం , వారి హక్కులకు, స్వేచ్ఛకు, సమానత్వానికి ఆటంకం కలిగడం, ఇలాంటివన్నీ మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తాయని, వీటిపై ఫిర్యాదులు వచ్చినప్పుడు స్పందించడం జరుగుతుందన్నారు. కమిషన్ ఛార్జ్ తీసుకున్న సమయంలో 11,500 కేసులు పెండింగ్ లో ఉన్నాయని, గడచిన రెండున్నర నెలల కాలంలో 1500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. కొన్ని సుమోటో కేసులు సైతం తీసుకోవడం జరుగుతుందని ,అలాగే బాధితుల తరఫున ఇచ్చే దరఖాస్తులను సైతం కమీషన్ స్వీకరిస్తుందన్నారు. ముఖ్యంగా విద్య, వైద్య తదితర సంస్థలను సందర్శించి సరైన విధంగా అమలవుతున్నది ,లేనిది పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. మానవ హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మానవ హక్కుల కమిషన్ చర్యలు తీసుకుంటుందని, ప్రతి ఒక్కరికి మంచి విద్య, వైద్యం, సమానత్వం అందాల్సిన బాధ్యత రాజ్యాంగ ప్రకారం ఉందని ఆయన తెలిపారు.

## వృత్తి పట్ల నిబద్ధత గల వ్యక్తి ఇస్మాయిల్

**మానవ హక్కుల కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్**

**నల్లగొండ, ప్రభాత వార్త, జూలై 1 :** వృత్తి పట్ల నిబద్ధత గల వ్యక్తి ఎండి ఇస్మాయిల్ అని మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ హోటల్లో జరిగిన ఎండి ఇస్మాయిల్ పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 42 సంవత్సరాలుగా ఉన్నతమైన అధ్యాపక వృత్తిలో ఉంటూ అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఆయన విద్య వ్యవస్థకు అమూల్యమైన సేవలు అందించారని పేర్కొన్నారు. నార్కెట్పల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఆయన పదవి విరమణ పొందడం హర్షనీయమని అన్నారు. పదవి విరమణ తర్వాత కూడా ఆయన విద్య వ్యవస్థ అభివృద్ధి కోసం సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. అనంతరం ఇస్మాయిల్ ను వారి సతీమణి లను గజమాలతో సాలవులతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి దస్రు నాయక్, టీజీవో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎండి ముజుముద్దీన్, వారి కుటుంబ సభ్యులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు హాజరయ్యారు.



# పశు సంపద పెంపొందించడమే లక్ష్యం

## జిల్లాలో 60 వేల పశువులకు కృత్రిమ గర్భధారణ చికిత్సలు లక్ష్యం
## జిల్లాలో ఒక ఏడి, నలుగురు పశు వైద్యులు,
## 14 మంది వీఎ పోస్టులు ఖాళీ....
## పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు



*నేరేడుచర్ల జూలై1 ప్రభాతవార్త*

జిల్లాలోపశు సంపదను గణనీయంగా పెంపొందించడమే పశుసంవర్ధక శాఖ లక్ష్య ్యమని జిల్లాపశు సంవర్ధక శాఖ అధికారి డి శ్రీనివాసరావు పేర్కొన్నారు ఆయన మంగళవారం నేరేడుచర్ల, మండలంలోని దిర్శించర్ల పశు వైద్యశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సంవత్స రం 60 వేల పశువులకు, గేదెలకు ఉచితంగా కృత్రిమ గర్భధారణ చికిత్సలు చేయించాలని నిర్ధారించినట్లు తెలిపారు, గత సంవత్సరం 54 వేల పశువులకు కృత్రిమ గర్భధారణ చికిత్సలు చేశామన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఐదు ఏరియా పశు వైద్యశాలలు, 41 ప్రాథమిక పశు వైద్యశాలలు, 42 సబ్ సెంటర్లు, నాలుగు మొబైల్ పశు వైద్య వాహనాలు, 80 మంది గోపాలమిత్రలు పశు వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. హుజూర్ నగర్ఏరియా ఆసుపత్రి అధికారి తో పాటు, మేళ్లచెరువు, జాన్ పహాడ్, దొండపాడు, తమ్మారం వైద్యశాలల్లో పశు వైద్యాధికారి పోస్టుల తో పాటు 17 విఏ పోస్టులకు 14 ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. సాగర్ సిమెంట్స్ ఆధ్వర్యంలో చిల్లేపల్లి, జాన్ పహాడ్ పశు వైద్యశాలల్లో కాంట్రాక్టు పై ఇరువురు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. 75 శాతం సబ్సిడీతో ఐదు కేజీలు గడ్డి విత్తనాల బ్యాగులు అందుబాటులో ఉన్నాయని రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం పశువులకు భీమా సదుపాయం అందుబాటులో లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సురభి కళ్యాణ్ అభియాన్ పథకం క్రింద 10 లీటర్లు అంతకు పైగా పాలు ఇచ్చే గేదెల వివరాలు నమోదు చేస్తున్నామన్నారు. కర్ణాటక గుజరాత్ రాష్ట్రాలలో ఈ పథకం క్రింద నమోదు చేసుకున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలను పైలెట్ ప్రాజెక్టుగా అందజేస్తుందన్నారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ పశు వైద్య విశ్వవిద్యాలయం రూపొందించిన అత్యంత పోషక ఖనిజ లవణాలు కలిగిన మినరల్ మిక్చర్ ప్యాకెట్లను కేవలం కేజీ 50 రూపాయలకే అందిస్తుందని కోదాడ లోని పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా గా ఉండాలని ఏదైనా వ్యాధి సంక్రమిస్తే రైతులు వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పశు వైద్య సహాయ సంచాలకులు కే సత్యనారాయణ సిబ్బంది ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు అండ..... ఎర్రజెండా: జూలకంటి రంగారెడ్డి

*గరిడేపల్లి, జూలై 1, ప్రభాతవార్త :*

ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది ఎర్రజెండా ఒకటేనని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని చింతలపాలెం మేళ్లచెరువు గరిడేపల్లి హుజూర్నగర్ మండలాల కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలకు ఒకరోజు రాజకీయ శిక్షణ తరగతులను మంగళవారం గరిడేపల్లి లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. అధికారం చేపట్టే పాలకులు ఎవరైనా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ప్రజల పక్షాన ఉండి పోరాడే నైజం ఎర్రజెండాకే ఉందని తెలిపారు. సమస్యలపై స్పందించి ప్రజా పోరాటాలు ఉద్యమాలు నిర్వహించేది ఎర్రజెండా మాత్రమేనని ప్రజలందరికీ తెలుసని ఆయన తెలిపారు. నేడు ప్రపంచంలో యుద్ధ వాతావరణం నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాల్లో కొన్ని సంపన్న దేశాలు తమ ఆధిపత్యం కోసం చేస్తున్న ప్రయత్నాలే యుద్ధ మేఘాలు తలెత్తడానికి కారణం అవుతున్నాయని అన్నారు. దీనిలో భాగంగానే రష్యా, ఉక్రేయన్, ఇజ్రాయిల్ ఇరాన్, భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధాలు జరిగిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. ఈ ఆధిపత్య పోరులో వేలాదిమంది ప్రజలు ప్రాణాలు పోగొట్టుకున్నారని, దీంతోపాటు ప్రజల సంపద ధ్వంసం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని దేశాలు అవలంబిస్తున్న తీరుతో నేడు ప్రపంచవ్యాప్తంగా అశాంతి అలజడులు ఆందోళనలతో అట్టుడికి పోతుందని తెలిపారు. ఈ పరిణామాలన్నీ ప్రపంచశాంతికి భగ్నం కలిగించేవని, వీటిని అధిగమించేందుకు ప్రపంచ దేశాలన్నీ ఆలోచించాల్సిందిగా ఆయన సూచించారు. పాలకులు ప్రజల అవసరాలను తీర్చకుండా అధికార దాహంతో ముందుకెళ్లడం సరే అయింది కాదన్నారు. ప్రజల సమస్యలను పక్కకు పెట్టి, కేవలం కార్పొరేట్ శక్తులకు దాసోహం అయ్యి దానిని దేశాభివృద్ధి చెందిందని చెప్పటం సిగ్గుచేటు అన్నారు. కేంద్రంలో 10 సంవత్సరాల మోడీ పాలనలో సాధించిందేమీ లేదని విమర్శించారు. ప్రజల సంపదలను పన్నుల రూపంలో పాలకులు కార్పొరేట్ శక్తులకు




అందచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు మారుతున్న పేద ప్రజలకు మాత్రం న్యాయం జరగటం లేదన్నారు. విపరీతంగా పెరిగిన ధరలు, ప్రజలపై మోపుతున్న పన్నుల భారాలు తప్ప పేద ప్రజలను బాగు చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదన్నారు. ఎర్రజెండా అధికారంలో ఉన్న దేశాల్లో మాత్రం ప్రజల అవసరాలను తీరుస్తూ దేశాభివృద్ధి కోసం ముందుకెళ్తున్న తీరు ఈరోజు అన్ని దేశాలు ఎర్రజెండా వైపు చూసే విధంగా పరిస్థితి తయారయింది అన్నారు. ఎన్నో ఏళ్లగా పోరాటాలు చేసి ఎర్రజెండా ఆధ్వర్యంలో కార్మిక చట్టాలను తీసుకువస్తే నేడు కేంద్ర రాష్ట్ర పాలకుల తీరుతో ఆ చట్టాలను కనుమరుగు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలు కార్మిక వ్యతిరేక విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలతో దేశ రాష్ట్ర ప్రజల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందన్నారు. మోడీ పాలనలో రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురాగా దానిపై జరిగిన రైతు ఉద్యమంలో 900 మంది రైతులు ప్రాణాలు పోగొట్టుకున్నారని దీంతో వెనక్కు తగ్గి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకున్నదని ఆయన గుర్తు చేశారు. నేడు కమ్యూనిస్టు పార్టీ ఎక్కడ ఉంది అని ప్రశ్నించే వారికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని కార్యకర్తలు సమాధానం చెప్పాలని ఆయన కోరారు. పాలకులు అవలంబిస్తున్న తీరుపై ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని దోపిడీ, అన్యాయాలపై గొంతు ఎత్తాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు, పేద ప్రజలకు, కార్మిక వర్గాలకు ఒరిగిందేమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. పాలకులు ఇప్పటికైనా వారి తీరు మార్చుకోకుంటే ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన ఎర్రజెండా నిలబడి ఉద్యమాలు చేసేందుకు సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకుని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నాయకులు అత్యధిక స్థానాలు సాధించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందనే విషయాన్ని వచ్చి ఎన్నికల్లో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజల పక్షాన నిలబడి స్థానిక నాయకులంతా అధికారులను ఎక్కడికక్కడ నిలదీయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని ఆయన కోరారు. ఎర్రజెండా పార్టీలో పనిచేస్తున్నందుకు ప్రతి కార్యకర్త గర్వంగా నిలిచే విధంగా ప్రజల పక్షాన పోరాడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నగరపు పాండు, ములకలపల్లి రాములు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి, ఎస్ కే యాకూబ్, బ్రహ్మం, సైదులు, మండల కమిటీ సభ్యులు తుమ్మల సైదయ్య, యానాల సోమయ్య, బోయిళ్ల అర్జున్, దోసపాటి బిక్షం, బి. శ్రీనివాస్, వీర రాఘవులు, నందిపాటి మట్టయ్య, సుధాకర్, అంబటి బిక్షం, మండవ సైదులు, వెంకటేశ్వర్లు, శీను, రాచమల్ల రామస్వామి, వెంకయ్య, శీను, వీరస్వామి వివిధ మండల కార్యదర్శిలు గ్రామ శాఖలు నాయకులు తదిరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష




*రాజాపేట, జులై 1 ప్రభాతవార్త*

ర్తాజాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మంగళవారం జరిగిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయం గురించి మండల ప్రత్యేక అధికారి వి. శాంతి నిర్మల, మండల రెవెన్యూ అధికారి ఇంద్రాకర్ అనిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. నాగవేణి మండల పంచాయతీ అధికారి ఏ. కిషన్, హౌసింగ్ ఏఈ కోటయ్య, పర్యవేక్షకులు మండల స్థాయి గ్రామ కార్యదర్శులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇల్లు నిర్మించే మేస్త్రీలు ఇట్టి సమావేశంలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో వాడాల్సిన మెటీరియల్ గురించి, ఎస్ఎఫ్ టి రేట్స్ గురించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ కాగానే మెటీరియల్స్ పెరిగినట్లుగా దానివలన లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నట్టు చర్చించారు. నిర్మాణం వ్యయం విషయంలో మేస్త్రీలు ఎస్ ఎఫ్ టి కి ప్రత్యేక అధికారి మరియు ఇతర అధికారులు విజ్ఞప్తి మేరకు ఎస్ఎఫ్ టి కి 20 రూపాయలు తగ్గించారు. ఇసుక సిమెంటు ఐరన్ గ్రానైట్ ఇటుక విషయంలో రేట్స్ ఇతర విషయాలపై చర్చించారు. ఇట్టి విషయాలపై జిల్లా అధికారులకు తెలియపరచి పెరిగిన మెటీరియల్స్ పై చర్చిస్తామని సమావేశంలో తెలిపారు.

# యాదగిరిగుట్టకు ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ రాక

*యాదగిరిగుట్ట జూలై 1 ప్రభాత వార్త*



త్తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్ మ్మణ్ కుమార్ బుధవారం యాదగిరిగుట్ట శ్రీ లక్షి ్మ నరసింహ స్వామివారిని దర్శించుకొనున్నారు. అనంతరం యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల నూతన గృహ ప్రవేశంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత విప్ బీర్ల ఐలయ్య. కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలకనున్నారని నాయకులు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం



*నేరేడుచర్ల జూలై 1 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పున్న నాగిని, డాక్టర్ శృతి, డాక్టర్ సౌమ్యశ్రీ, బస్తీ దవాఖాన డాక్టర్ సాయిరాం హెల్త్ అసిస్టెంట్ నరసయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి . చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారామరెడ్డి, డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు జిలకర రామస్వామి, కందిబండ శ్రీనివాస్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, కీత కనకయ్య, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తయిన రేషన్ బియ్యం పంపిణీ

*నడిగూడెం, జూలై 1, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చౌక ధరల దుకాణాల ద్వారా మూడు నెలలకు సంబంధించి బియ్యం పంపిణీ ప్రక్రియ జూన్ 30న ముగిసింది. జూన్, జూలై, ఆగస్టు మాసాలకు సంబంధించి బియ్యం పంపిణీ పూర్తి చేశారు. జిల్లాలో 610 చౌక ధరల దుకాణాలు ఉన్నాయి. 3,24,158 మంది రేషన్ కార్డులు కలిగి ఉన్నారు. 2. 80 లక్షల మంది బియ్యం తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. 86!! మంది లబ్ధిదారులు బియ్యం తీసుకున్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వము వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంత ప్రజలు రేషన్ షాపులకు వెళ్లి బియ్యం తీసుకోవాలంటే ఇబ్బంది అవుతుందని ఉద్దేశంతో ముందుగానే మూడు నెలల బియ్యం కోటాను అందజేసింది. రెండు నెలల పాటు చౌక ధరల దుకాణాలు తరచుకోవడం కష్టమే. ముందుగానే బియ్యం పంపిణీ లబ్ధిదారులకు ఎంతో ప్రయోజనాన్ని కలిగించింది.

## బస్సును పునః ప్రారంభించిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ, జులై 01 ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో మంగళ వారం పునరుద్దరించిన మిర్యాలగూడ శాంతినగర్ బస్సును ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత ప్రభుత్వ హాయంలో రాజగట్టు,నర్సాపురం, శాంతినగర్ వరకు ఆర్టీసీ బస్సు ట్రిప్పులను నడుపుతుండగా ఆ తర్వాత అర్ధాంతంగా నిలిపి వేశారన్నారు. అప్పటి నుండి ఆయా గ్రామాల ప్రజలు సకాలంలో దూరప్రాంతాలకు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. వారి అవస్థలను గమనించి గతంలో నిలిపివేసిన మిర్యాలగూడ శాంతినగర్ బస్సు సర్వీసును పునరుద్ధరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు



ఎమ్మెల్యేను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు ధనావత్ సిద్దు నాయక్, కిషన్ నాయక్, పోలగాని కోటయ్య, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## 'అదర్శ' ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

మిర్యాలగూడ, జూలై 1 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామంలో గల తెలంగాణ అదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌ను వెంటనేసస్పెండ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డివిజన్ కమిటి డిమాండ్ చేసింది.ఈ మేరకు మంగళవారం ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడావత్ జగన్‌నాయక్ అధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రిన్సిపల్ పాఠశాల అవరణలో ఎక్కువగా ఉన్న చెట్లను విద్యార్థులతోకొట్టించి, పెద్ద మొద్దులను సైతం వారితో మోపించడం గర్హణీయమన్నారు. పేద, మధ్యతరగతివిద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుందని పాఠశాలలో చేరిన దార్థులతో ప్రిన్సిపల్ వెట్టిచాకిరీ చేయిస్తుందన్నారు. ఏపుగా పెరిగిన చెట్ల ప్రక్కనే విద్యుత్ నియంత్రిక ఉన్నప్పటికీ దాంతో ప్రమాదమని తెలిసి కూడా అమె విద్యార్థులతో చెట్లు నరికించి, మొద్దులు మోపించడంపట్ల తల్లిదండ్రుల అందోళనని అర్థం చేసుకొని ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండాఅమెపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పాఠశాల అభివృద్ధి కొరకు ఏప్రిల్‌లోమంజూరైన రూ.13లక్షల పిఎంశి నిధులు కేటాయించినప్పటికీ వాటి వినియోగంలో ఇష్టారాజ్యంగావ్యవహరించిదని, అదే విధంగా పక్కన గల సంఘం డైరీ పాఠశాల అభివృద్ధి కొరకు



ఇచ్చిన10లక్షల రూపాయల అడ్రస్ ఎక్కడ అని వారు డిమాండ్ చేశారు. పిల్లలతో వెట్టిచాకిరి చేయించడంతోపాటు, వారికి కావాల్సిన మౌలిక వసతులు, నాణ్యమైన, మెరుగైన భోజనం సక్రమంగా అందించక,విద్యార్థులపై పర్యవేక్షణ కొరవడడంతో అ పాఠశాలలో ప్రవేశం పొందాలంటేభయపడడంతో విద్యార్థులసంఖ్య గాని తగ్గిందన్నారు. అమె అవినీతి అక్రమాలపై తక్షణమే విచారణ జరిపించాలని, లేనిపక్షంలో సంఘం అధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అందోళనలకు దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, డివిజన్ కమిటి సభ్యులు మనీ, మోహన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వైద్యుల దినోత్సవం.

త్రిపురారం. ప్రభాతవార్త:



ప్రపంచ వైద్యుల దినోత్సవ సందర్భంగా మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ మాలోత్ సంజయ్ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరు వ చేసే దిశలో ప్రభుత్వం చేపట్టిన పలు సంస్కరణలతో ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం, వైద్యులు సేవా దృక్పథంతో పనిచేయడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల కు వచ్చే బయటిరోగుల సంఖ్య పెరిగిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవ సంఖ్యను పెంచేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షకులు కె. కమలమ్మ, సిబ్బంది లెల్లెందుల నళి నీకాంత్, హైమావతి, మీనా, గౌతమి తదితరులున్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి

మిర్యాలగూడ. జులై 1 ప్రభాతవార్త



దామరచర్ల మండలం లో కబ్జాకు గురైన ప్రభుత్వ ఫారెస్ట్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలంటూ సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ జవహర్లాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దామరచర్ల మండలంలో వేలాది ఎకరాల ప్రభుత్వ ఫారెస్ట్ భూములు ఆక్రమణకు గురయ్యాయని, వాటిపై పూర్తిస్థాయి విచారణ జరిపి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంపిణీ చేయాలని, భూభారతిలో పట్టాదారుపాస్ పుస్తకాలు అందజేయాలని కోరారు. తరతరాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేద రైతులకు బేషరతుగా పట్టాలు అందజేయా లన్నారు. ఇదే అంశంపై గతంలో సిపిఐ చేసిన విజ్ఞప్తి మేరకు, రెండుసార్లు సర్వే నిర్వహించినప్పటికీ నేటికీ పట్టాలు అందజేయకపోవటం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా పేద రైతులకు వెంటనే పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ధనావత్ శాంతి, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, జమ్ముల కోటయ్య, పేరుపొంగు లక్ష్మయ్య, పోలేపల్లి సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమాన్ని,చట్టాలను రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర

### -సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, జూలై 1 ప్రభాతవార్త

కార్మికుల సంక్షేమాన్ని, చట్టాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని, కేంద్రం కొత్తగా 4 లేబర్ కోడ్‌లనుతీసుకొచ్చి కార్మికుల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మార్కండేయ ఫంక్షన్‌హాల్‌లో సిఐటియూనియోజకవర్గ జనరల్‌బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులసంక్షేమం కోసం ఈనెల 9న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. పేదల సమస్యలనుమోదీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సిఐటియూ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పేద ప్రజల కోసం పనిచేయాలని,



5న అన్ని మండల కేంద్రాల్లో మోటర్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి,తిరుపతి రామ్మూర్తి, పాండు, రవినాయక్, రొండి శ్రీనివాస్, దయానంద్, కేశవులు, బొంధు పార్వతి, సైదులు, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మరమ్మతుల పనుల్లో పలు జాగ్రత్తలు పాటించాలి



మిర్యాలగూడ, జూలై 1 ప్రభాతవార్త

విద్యుత్ పనులు చేసేటప్పుడు పలు జాగ్రత్తలు పాటించాలని మిర్యాలగూడ ఎడిఇ కోడిరెక్క రవికుమార్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతీపురంలో భద్రత వారోత్స వాల్లో భాగంగా సిబ్బంది,రైతులకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మిర్యాలగూడ రూరల్ ఎఇ అమర్‌సింగ్‌నాయక్‌తో కలిసిమాట్లాడారు. ఈ వర్షాకాలంలో వ్యవసాయ బావుల వద్ద, గ్రామాల్లో విద్యుత్ మరమ్మతుల సమయంలో ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సిబ్బంది, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈరాజు, ఎల్‌ఐపి రాజేష్‌రావు, హరికృష్ణ, లైన్‌మెన్లు, హెల్పర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి లో ఘనంగా డాక్టర్స్‌డే

తుంగతుర్తి . జులై 1. ప్రభాతవార్త



కేంద్రంలోడాక్టర్స్ డే ను వైద్య సిబ్బంది మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని డాక్టర్ లింగమూర్తి నీశాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి రీ రవికుమార్ , తాడూరి వెంకన్న, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసరాజ్, శిబీవి టీకేఆర్ లక్ష్మి ,లీలీబీశి లు భూమిక ,డాక్టర్ విజయ్ కుమార్ , మోనిక, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న, నరసింహ చారి, యాదగిరి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారికి ఇరువైపులా ఉన్న షాపులను తొలగించాలి

నూతనకల్.. జులై 01 ప్రభాతవార్త.. . రహదారికి ఇరువైపులా ఉన్న షాపులను వెంటనే తొలగించాలని తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీతలు ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా దుకాణదారులు వ్యాపారస్తులు ఆర్ అండ్ బి రహదారిని ఆక్రమించుకొని షాపులు నిర్వహిస్తుండడంతో ఆక్రమణలు తొలగించాలని సూచించారు. రహదారి మధ్య నుండి 30 ఫీట్ల పరిధిలో ఆక్రమణలు ఉన్నట్లయితే వాటిని తొలగించాలని తొలగించాలని లేనియెడల వారికి నోటీసులు జారీ చేసి పంచాయతీరాజ్ చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఎంపీ ఓ శశికళ పంచాయతీ కార్యదర్శి శర్మ పోలీస్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం




నేరేడుచర్ల జూలై 1 ప్రభాతవార్త

నేరేడుచర్లలో మంగళవారం వాసవి. వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి పున్ననాగిని. హోమియోపతి వైద్య అధికారిని శృతి లను శాలులతో ఘనంగా సన్మానించారు,అనంతరం అమ్మకు గౌరవం జిల్లా చైర్మన్ కందిబండ శ్రీనివాసరావు 3000 రూపాయల విలువగల మెడికల్ బెడ్ షీట్స్ ను, గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి బాలింతలకు సూచనలు చేసేటువంటి గోడ క్యాలెండర్లు మానసిక వికలాంగులను గుర్తించుటకు గోడ క్యాలెండర్ లో ను అందజేశారు ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షులు గరినే జ్యోతి కార్యదర్శి చెరుకు కవిత కోశాధికారి రేపాల ఊర్మిళ వాసవి క్లబ్ కార్యదర్శి గరిణె వాసు కోశాధికారి చెరుకు రాము మాజీ అధ్యక్షులు ఊటుకూరు నటరాజు మాజీ కార్యదర్శి జూలూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్యం పై అవగాహన



నేరేడుచర్ల జూలై 1 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 30వ రోజు మంగళవారం గృహస్తులకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు, పురపాలక సంఘం పరిధిలోని వివిధ వార్డుల యందు డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై డే గా పాటించవల్సినదిగా పట్టణ ప్రజలను చైతన్య పరిచారు ,మురుగు కాల్వలు పూడికలు తీసి, మురుగు కాల్వల వెంట పిచ్చి మొక్కలు పెరగకుండా గడ్డి దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేశారు. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారులు సిబజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్పీలు సర్వే నిర్వహించారు,4వ వార్డు లో నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించారు, ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి ఆర్వో జి. శ్రీనివాస రావు కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

## సార్వత్రిక సమ్మె నోటీస్

నేరేడుచర్ల జూలై 1 ప్రభాతవార్త

ఈనెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీస్ ను మంగళవారం నేరేడుచర్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణీ పున్న నాగినికి సమ్మె నోటీసు ను అందజేశారు, సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడలు కార్మిక హక్కులు కాలు రాసేవిగా ఉన్నాయని కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి పాత చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు,ఆశాలు అధిక పని ఒత్తిడితో మానసి కంగా నలిగిపోతున్నారని కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఆశాలకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించి గ్రామాలలో డ్యూటీకి వెళ్లే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాద బీమా కల్పించాలని సీనియార్టీ ప్రకారం పదోన్నతి కల్పించాలని ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వఉద్యోగుల గా గుర్తించి ఉద్యోగులకు ఇచ్చే అన్ని సౌకర్యాలు ఆశాలకు కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు లో ఆశాలకు ప్రాధాన్య ఇవ్వాలని జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ అధ్యక్షులు తులసి యశోద లక్ష్మి మంజుల స్వర్ణ ధనలక్ష్మి జ్యోతి స్వప్న

## పాశమైలారం ప్రమాదం బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 1 ప్రభాతవార్త



పాశమైలారం సిగాచి ఔషధ పరిశ్రమలో మరణించిన కుటుంబాలను రూ.కోటి, గాయ పడిన వారికి రూ.50 లక్షలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటి యు అనుబంధ శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా అన్నారు. మంగళవారం శిల్పకళ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో మాట్లా డుతూ ప్రమాద ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ప్రతి కార్మికుడికి కార్మిక అడ్డా ఏ ర్పాటు చేయడంతోపాటు కనీస వసతులు కల్పించాలని కోరారు. అర్హులైన కార్మికులందరికీ ఇండ్లు, స్థలాలు, సంక్షేమ పథకాలు అందించాలని కోరా రు. ఈ సమావేశంలో షేక్ నాగుల్‌మీరా, నర్సింహారావు, నాగరాజు, జానీపాషా పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 1 ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాసే చట్టాలను అమల్లోకి తెస్తే చూస్తూ ఊరుకోబోమని ఉద్యమిస్తామని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఏఐటియుసి అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ పెట్టుబడిదారి వర్గాలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడంతోపాటు 8 గంటల పనివిధానం స్థానంలో 12గంటల పని విధానం తీసుకు రావాలని చూస్తుందని ఇది కార్మిక వ్యతిరేక చర్య అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మి క వ్యతిరేక విధానాలపై ఈనెల 9న నిర్వహించే కార్మిక సంఘాల దేశవ్యాప్త నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బి ల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రసాద్,మండల అధ్యక్షుడు ముడుసు పాపారావు,బొప్పన రాజు,మెండెం రాము,లక్ష్మళ్ల నరేష్, దాసరి ధనమూర్తి,మట్టయ్య,తుమ్మకొమ్మ అంజి,కామళ్ల సుందర్‌రావు,దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 1 ప్రభాతవార్త

పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించి అంటురోగాలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకో వాలని మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని 23వ వార్డులో మున్సిపాల్టీ వంద రోజుల అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో ఆ పాల్గొనిమాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గృహాల సమీపంలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకో వాలని, ఇంటి చెత్తను మున్సిపాల్టీ సిబ్బంది చెత్త ట్రాక్టర్లలో మాత్రమే వేసి వీధులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.అంగన్‌వాడీ పాఠశాలలో చిన్న పిల్లలకు, తల్లిదండ్రులకు పోషకాహార ప్రాధాన్యతను తెలియజేశారు. తడిచెత్త, పొడిచెత్త వేరుచేయడంతోపాటు చెత్త నుంచి సహజమైన కంపోస్ట్ ఎరువు ఎలాతయారు చేయవచ్చో సిబ్బంది ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జక్కుల వీరయ్య,శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్,నాయకులు మైపాల్,అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువకుడిపైన కత్తితో దాడి

నేరేడుచర్ల జూలై 1 ప్రభాతవార్త

మద్యం మత్తులో యువకుడిపైన కత్తితో దాడి చేసిన సంఘటన నేరేడుచర్ల పట్టణంలో సోమవారం రాత్రి జరిగింది. ఎస్ఐ రవిందర్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని చింతబండలో నివాసం ఉంటున్న చింతలచెరువు మురళి తన ఇంట్లో కూతురికి ఫంక్షన్ చేస్తున్నాడు. ఆ సమయంలో అతని బంధువు అయిన చింతలచెరువు శివ ఫంక్షన్ కు పిలవకపోయినప్పటికీ పాత గొడవలు మనుసులో పెట్టుకొని మద్యం తాగి వచ్చి కత్తితో మురళిపై దాడి చేశాడు. మురళి చేతికి బలమైన గాయం కాగా వెంటనే ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నామని, నిందుతుడు శివ పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.




## కమ్యూనిస్టుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

హుజూర్‌నగర్ రూరల్,జూలై1,ప్రభాతవార్త:

ఆనాటి కమ్యూనిస్టు నాయకుల ఆశయాలను,సిద్ధాంతాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,రాష్ట్రకౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు.మంగళవారం మండలంలోని అమరవరంలో సిపిఐ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు మాతృమూర్తి మరకతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మరకతమ్మ మృతిపట్ల సీపీఐ నాయకులు సంతాపం తెలిపారు.ఆమెపార్థివ దేహం పై సిపిఐ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కార్మికులు,రైతు కూలీల పక్షాన పోరాడింది కమ్యూనిస్టులే అన్నారు.అమరుల ఆశయాలను సాధించాలి కోరారు.నివాళులర్పించిన వారిలో జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి,సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,పగిడి సైదిరెడ్డి,కందుల వెంకటేశ్వర్లు,సుందరయ్య తదితరులు ఉన్నారు.

## ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకము

హుజూర్‌నగర్ రూరల్,జూలై1,ప్రభాతవార్త:

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో ని క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయస్వామి కి మంగళవారం పంచామృత అభిషేకము ఘనంగా నిర్వహించారు. మూలవిరాట్టు కు ప్రాత:కాల పూజల అనంతరం ఆంజనే య స్వామి వారిని 108 తమలపాకులతో ,గంధ సింధూరము, పూలదండ తో అలంకరించి అర్చకులు ఆకుపూజ జరిపారు. పానకం, వడపప్పు, పండ్లు,నారికేళము,పులిహోర,వడమాల ప్రసాదాలు నివేదించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ పూజ కార్యక్రమంలో ములుగు సాయిచరణ్ రమాదేవి, గింజల నరేందర్‌రెడ్డి వాసంతి , కుమ్మరికుంట్ల వెంకటనారాయణ ధనలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్యగౌడ్,ధర్మకర్తలు గంధం అంజయ్య,తిపిరిశెట్టి హరీష్‌కుమార్, వేముల నరసింహారావు,కోలా కృష్ణప్రసాద్, పెనుబల్లి హనుమంతరావు, మేరిగ కవిత,ఈవో ఎంపీ లక్ష్మణ రావు,ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు,ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేద వర్గాలకు వరం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 1 ప్రభాతవార్త



సిఎం సహాయనిధి పథకం పేదల పాలిట పెద్ద వరమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. మంగళవారం సిఎం సహాయ నిధి ద్వారా వైద్యఖర్చుల కింద పట్టణంలోని 2వ వార్డు మల్లన్ననగర్‌కు చెందిన జక్కుల నవ్య, షేక్ హుస్సేన్‌బీలకు మంజూరైన రూ.25 వేల చెక్కు లను మొత్తంగా రూ.50 వేలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పేదల కుటుంబాలకు సిఎం సహాయనిధి ఆసరాగానిలిచి వారి జీవితాలలో వెలుగులు నింపుతుందని అన్నారు. పట్టణంలో ఎంతో మంది పేదలకు సిఎం సహాయనిధి చెక్కులను అందించిన ఘనత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు కోడి ఉపేందర్‌యాదవ్,సీనియర్ నాయకులు బచ్చు రామారావు తదితరులు పా ల్గొన్నారు.

## చిన్నారులకు పోషక ఆహారములు సక్రమంగా ఇవ్వాలి

మేళ్లచెరువు జూలై 1 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ గ్రామంలో మంగళవారం 3వ అంగన్వాడికేంద్రంను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. చిన్నారులకు, గర్భిణీలకు, బా లింతలకు పౌష్టిక ఆహారములు, పాలు, ఆరోగ్యపరమైన సేవలు సక్రమంగా అందించాలని కోరారు. పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతల నమోదుల వివరాలను, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యదర్శి షేక్ రషీద్,తిరుపతమ్మ,విమ లాదేవి,అరుణతోపాటు అంగన్వాడి కేంద్రాల టీచర్లు,ఆయాలు,గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

## హరే రామ నామ భజన

*రాజాపేట, జూలై 1 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని సకల దేవతా నిలయమైన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి హరే రామ నామ జప యజ్ఞ భజన కార్యక్రమం జరిగింది. మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పర్యవేక్షణలో శతకోటి హరే రామ నామ జప యజ్ఞ కార్యక్రమం లో భాగంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. హరే రామ నామ జపంతో ప్రాంతమంతా మార్మోగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతూ నెలవుగా మారింది. నంగునూరు రాజు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం ఆలయ అర్చకులు మఠంల రామేశ్వర్ దాస్ మహంత్, బుడమ సత్యనారాయణ, టెక్కల దేవి సోమరాజు,పార్వతి, ఉప్పల రమేష్ తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అధికారుల బృందం ఇసుక వాగుల పరిశీలన

*రాజపేట, జూలై 1 ప్రభాతవార్త*



రాజపేట మండలంలోని అన్ని గ్రామాలకు మంజూరి అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు అవసరమయ్యే ఇసుక కోసం ఐదు శాఖల జిల్లా అధికారుల బృందం మండలంలోని పలు వాగులను పరిశీలించారు. మైనింగ్, భూగర్భ జలాలు, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారుల బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని రఘునాథపురం,రేణిగుంట, బేగంపేట,చల్లూరు, దూది వెంకటాపురం గ్రామాల పరిధిలోని వాగుల వద్దకు వెళ్లి పలు అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. అవసరమైన చోట ఇసుకను తవ్వి క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వాగులలోని ఇసుక అనుకూలంగా ఉందా లేదా అనే విషయాన్ని వారు పరిశీలించారు. ఇసుక నాణ్యతను పరిస్థితిని వారు ఫోటోల ద్వారా కూడా అధికారులకు తెలియజేయనున్నట్లు చెప్పారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి తదుపరి నిర్ణయాలు వారి ఆదేశాల మేరకు కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో లావణ్య సుజాత గాయత్రి శ్రవణ్ రమేష్ పాల్గొన్నారు.

## రాజపేటలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

*రాజాపేట జూలై 1 ప్రభాతవార్త*

రాజపేట మండలంలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి శ్రవణ్, మండలంలోని పట్టణ కేంద్రంలోని గ్రామీణ వైద్యులకు పలువురు సోషల్ మీడియా ద్వారా నేరుగా వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ గ్రామీణ వైద్యులకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి వారిని లడ్డు, పులిహోర ప్రసాదాన్ని అందజేసి చేనేత శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం వైద్యుల దినోత్సవం రోజు తమకు సత్కారం చేయడం పట్ల చాలా సంతోషం ఉందని ఉప్పల రమేష్ ను అభినందించారు. అదేవిధంగా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ జిల్లా కమిటీ సభ్యులు నంగునూరు సోమయను కూడా సత్కరించారు.

## యాదగిరిగుట్టలో క్షేత్రపాలకుడికి ప్రత్యేక పూజలు

*యాదగిరిగుట్ట, జూలై 1 ప్రభాతవార్త*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం రోజు క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు.ఇట్టి ఆకు పూజలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

*తుర్కపల్లి, జూలై 1 ప్రభాత వార్త*



తుర్కపల్లి మండల కేంద్రంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, గ్రామీణ వైద్యుడు బొడ్డు కృష్ణ లను రాజాపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఉప్పల రమేష్ శ్రీ యాదాద్రి లక్ష్మీ ృనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేసి ఘనంగా సన్మానించి డాక్టర్ డే శుభాకాంక్షలు తెలియజేశారు

## బీజెపిని విమర్శించే స్థాయి ఐలయ్యకు లేదు

*తుర్కపల్లి, జూలై 1 ప్రభాతవార్త*



బీజెపి పార్టీని విమర్శించే స్థాయి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు లేదని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామ్ చందర్ రావు గత 40 సంవత్సరాలుగా బిజెపి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కష్ట కాలంలో పార్టీని నిలబెట్టుకుంటూ, నక్సలైట్లతో పోరాడి పార్టీని నిలబెట్టారని అన్నారు. ఎన్నో పదవులను బాధ్యతగా నిర్వర్తించారని, అడ్వకేట్ గా పార్టీకి, పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్నారని అన్నారు. అలాంటి గొప్ప నాయకుని గురించి బీర్ల ఐలయ్య మాట్లాడడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు దమ్ము లేక తెలుగుదేశం పార్టీ అధ్యక్షున్ని తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుని చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి ఏడుమూల ఆంజనేయులు, బీజేవైఎం మండల నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



*రాజాపేట జూలై 1 ప్రభాతవార్త*

సంగారెడ్డి జిల్లా పాశం మైలారం సిగాచి కెమికల్ ఫ్యాక్టరీ లో జూన్ 30వ తేదీన జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మికులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబం లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,క్షతగాత్రులకు మెరుగైన వైద్యం,ఆర్థిక సహాయం అందజేయాలని, యాజమాన్యాల నిరక్ష ్యం,కార్మిక శాఖ అధికారుల అలసత్వం మూలంగానే జరిగిన ఈ ప్రమాదానికి కారణం అని, ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరపాలని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రాజా పేట మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి తహసిల్దార్ ఇంద్రాకర్ అనితకు మెమొరాండం అందజేశారు.యాదగిరిగుట్ట మండలం మల్లాపురం లో కార్మిక మృతికి చిహ్నంగా సంఘీభావం తెలిపారు.

## 94వ, ఆషాడి ఉత్సవాలు

*రాజాపేట జూలై 1 ప్రభాతవార్త*



శ్రీ పాండురంగ ఆశ్రమం 94వ, ఆషాడి ఉత్సవాలు ఆరంభం మంగళవారం రోజు చల్లూరు గ్రామం భావానంద స్వామి మఠం నుండి శ్రీ స్వామివారి పాదుకులతో అత్యంత భక్తి శ్రద్ధలతో భగవన్నామ హరే రామ సంకీర్తన భజనలతో శోభాయాత్ర గా బయలుదేరారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో సాంప్రదాయ దృష్టితో స్వామివారి నామస్మరణ చేస్తూ ముందుకు సాగారు, రఘునాథపురం గ్రామం భగవత్సేవా సమాజం శాఖ సభ్యులు వల్లకాటి బాబురావు, సామల భాస్కర్, రేగొండ వెంకటేశం, సామల రమేష్, కటకం శ్రీనివాస్, మడూరి బాలయ్య, లోక శ్రీనివాస్, మడూరి సునంద, మాజీ సర్పంచి లో వంచ వీరారెడ్డి వంచ స్నేహలతారెడ్డి పాల్గొన్నారు




## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



*ఆలేరు జులై 1 ప్రభాతవార్త*

జ్తాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి సూపరింటెండెంట్ స్వప్న రాథోడ్ తో పాటు ఇతర వైద్యులను సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ వైద్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరి ప్రాణాలను కాపాడడానికి, ప్రజల ఆరోగ్యాలని ఎల్లప్పుడూ కాపాడేందుకు ఎంతోగానో శ్రమించేది వైద్యులే అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రామకోటేశ్వరరావు, స్వప్న, సంతోష్, ఆరోగ్య మిత్ర కాటమయ్య గౌడ్,సీనియర్ జర్నలిస్ట్ దూడల సాగర్ గౌడ్, సిబ్బంది గణేష్, ఊర్మిల, ప్రమీల, లక్ష్మారెడ్డి, జయమ్మ, అనిత, శ్రావణ్ , మైల నాగరాజు, కొలనుపాక మాజీ వార్డ్ మెంబర్ పుప్పాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో దున్నపోతు మృతి

*ఆలేరు, జులై 1 ప్రభాతవార్త*

విద్యుత్ షాక్ తో దున్నపోతు మృతి చెందిన సంఘటన ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన రైతు పారుపల్లి భాస్కర్ రెడ్డి కి చెందిన దున్నపోతు తన వ్యవసాయ బావి వద్ద విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. వ్యవసాయ పనులతో పాటు, బ్రీడింగ్ కోసం కొనుగోలు చేసినట్లు దున్నపోతు ఆకస్మికంగా మృతి చెందడంతో రైతు కుటుంబం లో విషాద ఛాయలు అలముకున్నాయి. విద్యుత్ అధికారులు, రైతుల సమక్షంలో పశు వైద్యుడు పి. శ్రీనివాస్ పంచినామా నిర్వహించారు. ప్రభుత్వపరంగా బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరారు

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



*తుర్కపల్లి, జూలై 1 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయమని ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూపల్లి సంపత్ కుమార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్స్ బుక్కులను కుటుంబ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జూపల్లి నరేష్, సురేష్, సూర్య, శేఖర్ రెడ్డి ,సాగర్ల పరమేష్, గజం మురళి, జింకల యల్లేష్, మాడిశెట్టి సురేందర్, బాల నరసింహ, బొత్త రాములు , సాప కిష్టయ్య, బినారం కనకయ్య, అనుముల వెంకటరెడ్డి, జెల్ల వెంకటేష్ ,కుంభం వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, యువకులు,, విద్యార్థులు పాల్గొన్నారు

# మాత్మ గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలను అకస్మిత తనిఖీ

తిరుమలగిరి జూలై 01 (ప్రభాతవార్త):

తిరుమలగిరి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజ నంద లాల్ పవర్ మంగళవారం ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పిల్లలు జిల్లా మండల స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించి ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలో చదువుకొని నేడు జిల్లా ఎస్పీ కలెక్టర్ మీ ముందున్నామని అన్నారు. ముందుగా కలెక్టర్, ఎస్పీ, సైంటిస్ట్, డాక్టర్, టీచరు కావాలనుకునే వారు వాటిని ఎంచుకొని దానిపై ప్రత్యేక శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. ఈసారి మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి కలెక్టర్ తరపున నగతు బహుమతులు ఇస్తానని ఆయన చెప్పారు. ఆయన వెంట జిల్లా ఎస్పీ నరసింహ అదనపు



కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో వేణుమాధవ్ రావు, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, సిఐ నాగేశ్వరరావు, తహసిల్దార్ హరిప్రసాద్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ సునీత ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభ జరుగు స్థలాన్ని పరిశీలిన

తిరుమలగిరి జూలై01 (ప్రభాతవార్త)

తిరుమలగిరి మండల కేంద్రంలో ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సభ కోసం తిరుమలగిరి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల పలు ప్రాంతాలు సీఎం సభ ప్రాంగణం కోసం సభ స్థలాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవం తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరి మండ్లల నుండి ప్రారంభించనున్న సందర్భంగా సభ స్థలాలను పరిశీలించామని,మూడు నాలుగు స్థలాలను పరిశీలించిన అనంతరం సభకు అనుకూలమైన చోటును ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డిఓ వేణుమాధవ్, డిఎస్పి ప్రసన్నకుమార్, మండల సిఐ నాగేశ్వరరావు,



తహసిల్దార్ హరిప్రసాద్, డి పి ఆర్ ఓ రమేష్ బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జమిలాల్. ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిథిల భవనాల్లో నివాసం మానండి

..సూర్యాపేట జూలై 01 (ప్రభాతవార్త):



వర్షాకాలం రాబోతున్న తరుణంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను తక్షణం ఖాళీ చేసి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంతరెడ్డి అన్నారు. మంగళవారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా స్థానిక 27వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా కమిషనర్ హనుమంతరెడ్డి మాట్లాడుతూ, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాల్లో నివసించడం ప్రమాదకరమని, శిథిల భవన యజమానులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధులు నివారించుకోవాలన్నారు. గృహ, వాణిజ్య, వ్యాపార సంస్థల వారు తమ చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అప్పగించాలని సూచించారు.వీధుల్లో సంచరిస్తున్న కుక్కల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, పెంపుడు కుక్కలకు బెల్టులు, టీకాలు తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. వార్డు పరిధిలో సరఫరా చేస్తున్న నీటి నాణ్యతను పరీక్షించినట్లు, ప్రజలు పరిశుద్ధమైన నీటిని వినియోగించాలని సూచించారు. అలాగే నిరుపేద మహిళలను స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పరిచేందుకు అవగాహన కల్పించారని, చిన్న వ్యాపారులను గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘాలు ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యాపార సంస్థల నుండి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేసే ప్రక్రియ కొనసాగుతోందని, శిథిల భవనాల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు కమిషనర్ వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఏ.ఇ.తిరుమలయ్య, ఆర్ .ఐ లుజాన్పటినాగయ్య ,శ్రీనివాస్ ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత,బాషుమియా,సయ్యద్ సమ్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ ల సమ్మె సైరన్ ను విజయవంతం చేయండి

"సూర్యాపేట టౌన్, జులై 01, (ప్రభాతవార్త):

విద్యుత్ ఆర్టిజన్ ల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూలై 14 నుంచి చేపట్టే విద్యుత్ ఆర్టిజన్ ల సమ్మె సైరన్ ను విజయవంతం చేయాలని టీవీ ఏసి జేఏసీ చైర్మన్ మేడె మారయ్య పిలుపునిచ్చారు. ఆర్టిజన్ విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మెకు సంబంధించి సూర్యాపేట జిల్లా ఆర్టిజన్ కార్మికులు మంగళవారం టీజీఎస్పీడీసీఎల్ సూర్యాపేట సర్కిల్ ఆఫీస్ నందు సర్వసభ సమావేశం నిర్వహించి మాట్లాడారు. యూనియన్ల కు సంబంధం లేకుండా ప్రతి ఒక్క ఆర్టిజన్ కార్మికుడు యూనియన్లకు అతీతంగా జూలై 14 వ తేదీ నుండి సమ్మెలో పాల్గొనాలని కోరారు. అలాగే ఒకే సంస్థలో రెండు రూల్స్ తీసుకురావడం అన్యాయమని విమర్శించారు. స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దుచేసి ఏపీ ఎస్ ఈబీ రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కన్వర్షన్ అనేది ఉద్యోగ భద్రత, ఆత్మగౌరవానికి సంబంధించిన అత్యంత కీలకమైన డిమాండ్ అని పేర్కొంటూ జూలై14 తేదీ నుండి విధులను బహిష్కరించి ముక్తకంఠంతో సమ్మెలో పాల్గొంటామని హెచ్చరించారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టిజన్ అనే ఒక ముద్దు పేరు పెట్టి కార్మికులను నట్టేట ముంచారని వాపోయారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేస్తానని పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చారని ఇంతవరకు అతీగతి లేదని ఆక్షేపించారు. ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేసి మా ఇంటిలో దీపం వెలిగిస్తారని లేనిపక్షంలో నిరవధిక సమ్మె ఎంత వరకైనా సిద్ధమే అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ యూనియన్ నాయకులు రెహమాన్, దయాకర్ రెడ్డి, మురహరి, రామస్వామి, రాఘవ గోపికృష్ణ, నాగయ్య, యాకయ్య, రమేష్, చారి, రవీంద్ర చారి, పరమేష్,, సైదులు, తదితరులు పాల్గొన్నారు



# సూర్యాపేట వార్త

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

తిరుమలగిరి జూలై 01 (ప్రభాతవార్త).



డాక్టర్స్ డే, లైన్స్ క్లబ్ సభ్యులు తీపిరెడ్డి లక్ష్మణ్ !! రాణి పెళ్లిరోజు సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం కేక్ కటింగ్ స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ డాక్టర్ల ను సన్మానించారు. ఈ కార్యక్రమాని ఆర్థిక సాయం అందించిన దాత లక్ష్మణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోటాచలం, డాక్టర్లు మురళీధర్, వందన, మణికంఠ , అనిల్ కుమార్ నాగనందు, రమేష్, విజయేందర్, సురేష్ యాదవ్, పూర్ణచందర్ , జలగం రామచంద్రన్ గౌడ్, గిరి గౌడ్, సుందర్ , శిరీషా, లైన్స్ క్లబ్ అధ్యక్షులు గుండా మురళీధర్ , కార్యదర్శి రమేష్ నాయక్ , కోశాధికారి సుందర్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, సోమేష్ , లక్ష్మణ్, గణేష్, శ్రీనివాస్, ఐతా శ్రీనివాస్, కృష్ణమాచారి, నాగ చారి, తదితరులు పాల్గొన్నారు.

## వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




సూర్యాపేట టౌన్, జూలై 01, (ప్రభాతవార్త):

రక్తదానం ప్రాణదానంతో సమానమని వెన్నెల హాస్పిటల్ జనరల్ అండ్ చాతీ వ్యాధి నిపుణులు డాక్టర్ నరేష్ మామిడి అన్నారు.మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పిటల్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక మంది రోగులు అత్యవసర సమయాల్లో రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రక్తదానంపై అపోహలను వీడి ముందుకు వచ్చి రక్తదానం చేయడం వల్ల పలువురి ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. రక్తదానాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. రోడ్డు ప్రమాదాలు, డెలివరీ కేసులు, కీమోథెరపీ, తలసేమియా బాధితులు, సర్జరీలు,అత్యవసర కేసుల్లో రక్తదానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అన్నారు. కోట్లమంది జనాభా ఉన్న మనదేశంలో వేల సంఖ్యలో బ్లడ్ బ్యాంకులు ఉన్నాయన్నారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చే దాతలకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, దీని వల్ల వారి ఆరోగ్య పరిస్థితిని కూడా తెలుసుకొని జాగ్రత్త పడవచ్చని అన్నారు.మానవ మనుగడలో వైద్యుల పాత్ర మరువలేనిదని, వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్నెల ఆస్పత్రి డైరెక్టర్లు బయ్య నారాయణ, బయ్య దయాకర్,డాక్టర్ నజీర్, ఆస్పత్రి సిబ్బంది నవిలే నాగరాజు, పేరెల్లి రియాజ్, సోమగాని సందీప్, మద్దెల రమ్య, రావుల మాధురి, నకరికంటి సాయి, ఇంకొల్లు శ్రీకాంత్, షేక్ నజీర్ బాబు, ఉప్పల చైతన్య, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

## మానవ హక్కుల కమీషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్

*చౌటుప్పల్, జూలై 1 ప్రభాతవార్త*





గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలని రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్‌లోని కమ్యూనిటి హెల్త్ సెటంర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని మెడికల్, క్యాజువాలిటీ, ఐసీయు, మెడికల్ కేర్, జనరల్ సర్జికల్ వార్డులు, మెడికల్ స్టోర్, డయాలసిస్ సెంటర్‌ను, ఎక్స్‌రే తదితర వార్డులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలను ఆయన పరిశీలించారు. రోగులతో ముచ్చటించారు. వారి సమస్యలను, కల్పిస్తున్న సౌకర్యాలు, వైద్య సేవలను తెలుసుకున్నారు. రోగులకు అన్ని విధాలుగా ఉపయోగపడే మందులను నిత్యం అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రి భవనాన్ని సందర్శించి పరిశీలించారు. కాంట్రాక్టర్‌తో మట్లాడి నిర్మాణ పనులను మరింత వేగవంతంగా చేపట్టాలని సూచించారు. పనులు నివరి దశకు వచ్చాయని, త్వరలోనే పూర్తి చేయనున్నట్లు గుత్తేదారుడు కమీషన్ చైర్మన్‌కు విరవించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్‌రెడ్డి, జిల్లా వైద్యాదికారి మనోహర్, ఆస్పత్రి సూపరిండెంట్ చిన్నా నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా॥యశోద, డా॥అలివేలు, డా॥చింతకింది కాటం రాజు తదితరులున్నారు.

# ఘనంగా ప్రపంచ వైద్యుల దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, జూలై 1 ప్రభాతవార్త*



ప్రపంచ వైద్యుల దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం ట్రినిటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన 200 మంది విద్యార్థులతో ఆటా.. పాటలతో వైద్య వృత్తి యొక్క ప్రాధాన్యత, విశిష్టతను కల్లకు కట్టేలా ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ వైద్య వృత్తి అన్ని వృత్తుల్లో కెల్ల గొప్పదన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యుడు పున జన్మను ప్రసాదిస్తారన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ దంతవైద్యులు డా॥రాజుచారిని, ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేసి అపోలో మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థిగా చదువుతున్న ముత్తిరెడ్డి హారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కెవిపి.కృష్ణారావు, ప్రధానోపాద్యాయురాలు డా॥ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆద్వర్యంలో అంతర్జాతీయ డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు తిరందాసు జగన్నాథం అధ్యక్షతన డా॥అవార్వురు శ్రీనివాసప్రసాద్, డా॥శ్వేతా ప్రియాంక, డా॥ఫణిందర్, డా॥దేప అనిల్‌లను ఘనంగా సత్కరించారు. వేడుకల్లో జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాసాచారి, కార్యదర్శి ఎండి.అతహార్‌పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, గోశిక కరుణాకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బత్తిని రఘు, రమేష్, కాసుల వెంకటేశం, కొసనం రాంరెడ్డి, ఉప్పు ఆంజనేయులు, చింతల తిరుమల్‌రెడ్డి, వేముల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆవిర్భావ వేడుకలు

*చౌటుప్పల్, జూలై 1 ప్రభాతవార్త*




గత 75 సం.రాలుగా బీమా రంగ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి, అంకిత భావంతో పనిచేసిన సంస్థ ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అని ఆ సంస్థ బ్రాంచ్ అధ్యక్షులు రమేష్ అన్నారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం ఎల్‌ఐసి బ్రాంచ్ కార్యాలయంలో జెండావిష్కరణ జరిపారు. మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 75 సం.రాలుగా అనేక పోరాటాలను చేసి సంస్థను పరిరక్షించుకున్న ఘనత మనకే దక్కిందన్నారు. తాము చేపట్టిన ఉద్యమాలకు వేతన సవరణ, ఉద్యోగ భద్రత సాధనలు, ఎల్‌ఐసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాలకు మహిళా ఉద్యోగుల ప్రోత్సాహం, యువతను ఉద్యమాల్లో చేర్పించడం తదితర చారిత్రాత్మక విజయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి భాస్కర్ రాజు, ఎల్‌ఐసి ఆఫీసు ఉద్యోగులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తికే వన్నె తెచ్చిన డాక్టర్ రాజు.

*మిర్యాలగూడ, జులై 1 ప్రభాతవార్త:*



ప్రభుత్వ వైద్య రంగంలో విప్లవాత్మమైన మార్పులకు నాంది పలికి ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేసే కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజా వైద్యుడిగా ప్రజల మన్ననలు పొంది, ఉద్యోగ విరమణ అనంతరం పేదలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ జాడి రాజు అభినందనీయులని నల్గొండ జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ ప్రజా వైద్యులు, ప్రజా సామాజిక ఉద్యమ నాయకులు డాక్టర్ జాడీ రాజు ను మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి ఆధ్వర్యంలో పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎదిగే కొద్ది వదగాలనే అనే సూక్తిని తాను ఆకలింపు చేసుకొని నిగర్విగా పేద రోగులందరూ డాక్టర్ రాజు దవఖా నకు వెళ్లాలని, అక్కడ అయితేనే తక్కువ ఖర్చుతో వైద్యం లభిస్తుందనే భరోసాతో వెళ్లిన వారికి తమ వంతు వైద్యపరంగా సేవలందించిన డాక్టర్ రాజు నేటి వైద్యులకు ఆదర్శనీడన్నారు. మంచికి మారుపేరుగా అందరి మన్ననలు పొందిన ఆయన సేవలు హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి విజయ్, జిల్లా నాయకులు పేరం దివాకర్, ముఖ్య నాయకులు నాగటి గిరి తదితరులు ఉన్నారు.




# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు

*చౌటుప్పల్, జూలై 1 ప్రభాతవార్త*



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఉత్సవాలుగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామిలు అన్నారు. చౌటుప్పల్‌లో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మె నిర్మాణ పనులకు మంగళవారం వారు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను వేడుకలుగా నిర్వహించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, దొనకొండ కృష్ణ, గౌతమ్, ఎర్ర శంకర్, శ్రీనివాస్, కిరణ్, అర్జున్ తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు అధిక ధరలకు మెటీరియల్స్ అందిస్తే కఠిన చర్యలు

*చౌటుప్పల్, జూలై 1 ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఉపయోగించే సిమెంట్, స్టీల్, కంకర, ఇసుక, రాయి తదితరాలను అధిక రేట్లకు విక్రయిస్తే తగు చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ బి.సందీప్‌కుమార్, తహశీల్దార్ బి.వీరాబాయిలు స్పష్టం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్స్ సంబంధించిన అంశాలపై ఎంపిడిఓ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెటీరియల్స్ ధరలను నిర్ణయించి ఆ ధరలకే అందిచాలని సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఎఈ ఎండి.రాజియుద్దీన్, ఎంపిఓ అంజిరెడ్డి, ఎస్ఐ డి.నర్సిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదిరతులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించాలి డిఇఓ సత్యనారాయణ

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 1 ప్రభాతవార్త*



ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని గుజ్జ, మల్లారెడ్డిగూడెం, శేరిగూడెం, కంకణాలగూడెం ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. వారి నైపుణ్యతను పరిశీఇంచారు. విద్యార్థులకు పాఠాలను బోధించారు. క్రమశిక్షణతో గురువులు చెప్పిన అంశాలను శ్రద్ధిగా స్వీకరించి ఉన్నతమైన ఆశయాలను అందుకోవాలన్నారు. అన్ని రకాల వసతులు, నిష్ణాతులైన ప్రభుత్వ ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, ప్రైవేటుకు ధీలుగా ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు తదితరులున్నారు

## మేళ్లచెరువు మండలంలో 1 లక్ష 54 వేల మొక్కలు నాటాలి

మేళ్లచెరువు జూలై 1 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం వనమహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా మొక్కలను వేసేందుకు తీస్తున్న గుంతలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో 1 లక్ష 54 వేల మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు వేసేందుకు తీస్తున్న గుంతలు లోతు 2 అడుగులు, పొడవు 2 అడుగులు, వెడల్పు 2 అడుగులు ఉండాలని, గుంత,గుంతకు మధ్యలో 5 మీటర్ల దూరం ఉండాలని, ప్రతి మనిషి ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతిరోజు 4 గుంతలు తీసి రూ.307లు



పొందాలని అన్నారు. వన మహోత్సవ కా ర్యక్రమాల గురించి మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫ రీద్,ఏపివో కన్నెకంటి శైలజ,ఈసి అల్లుబెల్లి సందీప్‌రెడ్డితోపాటు గ్రామ పంచాయితీ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాధవరావు క్రషర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

బొమ్మలరామారం జూలై 1 ప్రభాతవార్త :

ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం మంజూరు చేసిన లబ్ధిదారులకు క్రషర్ యజమానులు ఉచితంగా కంకర ఇవ్వాలని మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి కుమార్ ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లాపంచాయతీ ఆఫీసర్ సునంద ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బొమ్మలరామారం మైసిరెడ్డిపల్లి గ్రామాలలో 43 మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా మండల కేంద్రంలో ఉన్న మాధవరావు ఐ పవర్ యజమాని టి మాధవరావు ఉచితంగా కంకర ఇస్తానడం అభినందనీయ విషయమని ఆమె అన్నారు.అలాగే ఇందిరమ్మ లబ్ధిదారులకు మండలంలోని 35 గ్రామ పంచాయతీల లబ్ధిదారులకు మిగత కంకర యజయానులు ఉచితంగా కంకర ఇవ్వాలని సూచన చేశారు అలాగే లబ్ధిదారులు కట్టుకోవడానికి ఇసుక ప్రభుత్వమే ఇస్తుందని సిమెంట్ ఐరన్ రాడ్లకు సంబంధించి వారి అంటే డీలర్లు తక్కువ రేట్ లో వారికి ఇవ్వాలని సూచన చేశారు అలా చేయడం ద్వారా లబ్ధిదారునికి సుమారుగా 50 వేల నుండి 60 వేల వరకు లబ్ధి



పొందవచ్చునని ఆమె అన్నారు. ప్రభుత్వానికి లబ్ధిదారులకు ఎంతగానో సహాయం చేసినట్టు అవుతుందని వారు తెలిపారు... గ్రామ కార్యదర్శి క్రషర్ యజమానులకు సిమెంటు డీలర్లకు ఐరన్ రాడ్లు డీలర్లకు అనుసంధానంగా ఉండి లబ్ధిదారులకు అందించే విధంగా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి కుమార్.ఎమ్మార్వో శ్రీనివాస్ రావు. ఎంపీడీవో రాజా త్రివిక్రమ్. ఎస్సై బుగ్గ శ్రీశైలం.ఎం పి ఓ శ్రీమాలిని. గ్రామ కార్యదర్శులు క్రషర్ యజమానులు పాల్గొన్నారు....

## విద్యార్థులు యువత క్షణం మత్తు కోసం జీవితాన్ని కోల్పోవద్దు

తుంగతుర్తి. జూలై 1. ప్రభాత వార్తంజాయి

,మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్యపరమైన , సామాజిక పరమైన దుష్ప్రభావాల పై మరియు విద్యార్థులు, యువత క్షణం మత్తు కోసం జీవితాలు కోల్పోవద్దని మంగళ వారం మండల పరిధిలోని వెలుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జిల్లా మహిళా , శిశు , దివ్యాంగుల !! వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ (మిషన్ పరివర్తన్) పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమం కమ్యూనిటీ ఎడ్యుకేటర్ పి.భవాని మాట్లాడుతూ గ్రామం,దేశం, సమాజం అభివృద్ధి లో యువత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది కాబట్టి మాదకద్రవ్యాల నుండి మీరు , విద్యార్థులు,స్నేహితులు, మీ బంధువులు దూరంగా ఉండి సమాజం అభివృద్ధి కి మాదక ద్రవ్య రహిత తెలంగాణ కోసం అందరం ఏకం అయి అరికట్టాలని అన్నారు.మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టాలను పిల్లల కు అవగాహన కల్పించటం తో పాటు విద్యార్థుల చేత మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.యువత , విద్యార్థులు కలిసి సూర్యాపేట



జిల్లా ,దేశం ను మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు ఉష , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్స్ డే

తిరుమలగిరి జూలై 1 ప్రభాతవార్త.

డాక్టర్స్ డే ను పురస్కరించుకొని బీసీ కులాలట ఫెడరేషన్ తో పాటు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు తిరుమలగిరి పట్టణానికి చెందిన పలువురు డాక్టర్లను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా బీసీ కులాల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వై నవీన్ మాట్లాడుతూ వైద్య రంగంలో డాక్టర్ల పాత్ర ఎంతో అమోఘమైందని అన్నారు సమాజ సేవలో డాక్టర్లు చేస్తున్న కృషి మరువలేదే అన్నారు ఒక రోగికి ప్రాణం పోయాలంటే డాక్టర్ పాత్ర ఎంతో ముఖ్యమని వారి వైద్య సేవలను గుర్తించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా డాక్టర్లు రామచంద్ర గౌడ్ మురళీధర్ విజయేందర్ సుందర్ ఆలేటి శంకర్ చంద్రారెడ్డి సురేష్ తను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పూసవదు సోమాచారి అడ్డబొట్టు చారి వై ఉప్పలయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు



## సమస్యలపై సర్వే...వైద్యులతో నిలదీసిన ఐద్వా సభ్యులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 1

ప్రభుత్వ వైద్యశాలలో వ్యాధి గ్రస్తులకు అన్ని రకాల మం దులు,టీ కాలు అందుబాటులో ఉంచాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ డిమాండ్ చేశారు.నార్కట్‌పల్లిలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నాడు ఐద్వా ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సర్వేలో ఆమె



పాల్గొని మాట్లాడారు.ప్రతిరోజు రోగులు వాడవలసిన షుగర్,బి.పి వంటి ఇతర మందులు లేకపోవడం వల్ల పేదల ఆరోగ్యం ఇబ్బందుల్లో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో తగిన మందులు, ఇంజక్షన్లు వెంటనే సరఫరా చేయకపోతే ప్రజలను సమీకరించి ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు రుద్రారపు పార్వతమ్మ, రేణుక, వరలక్ష్మి,డా॥విజయ్ కుమార్, ఏం యన్ ఏం సీత,పాల పద్మ,గుండె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వసుళ్ల దందాపై నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశం

భువనగిరి, జూలై 1 ప్రభాతవార్త:

అక్రమ వసూళ్ల దందాపై జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు సమగ్ర విచారణకు ఆదేశించారు .మంగళవారం వార్త దినపత్రికలో రీ కన్సిలేషన్ పేరిట అక్రమ వసూళ్ల దందా అన్న శీర్షికతో ప్రచురితమైన ప్రత్యేక వార్తా కథనానికి జిల్లా కలెక్టర్ స్పందించారు. రీ కన్స్ లేషన్ పేరిట వసూళ్ల పర్వం ఎలా కొనసాగిస్తుందో సమగ్ర వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాలంటూ జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు .ఇదే విషయంపై జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఐకెపి సారధ్యంలో కొనసాగిన ధాన్యం కొనుగోళ్ల నిర్వాణకు సంబంధించిన పూర్తి వివరాలతో జిల్లా పరిధిలోని కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లను, వాటిని పర్యవేక్షి ౦చిన సీసీలతో పాటు ఏపీఎంలను జిల్లా కేంద్రానికి పిలిపించి వసూళ్ల దందాపై ప్రత్యేక విచారణ జరిపారు. వాస్తవంగా ఏ సెంటర్ ఇంచార్జి నుంచి ఎంత మొత్తంలో డబ్బులు ఎవరి ద్వారా ఎవరెవరికి ఎలా చేరాయో నన్న కోణంలో డిఆర్డీఓ పిడికూపి లాగే పనిలో నిమగ్నమయ్యారు .వాస్తవంగా రీ కన్స్ లేషన్లో ఎందుకు డబ్బులు ఇవ్వాల్సి వస్తుందో స్పష్టతను రాబట్టేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ప్రత్యేక కోణంలో విచారణ జరుపుతున్నారు. ఈ వసూళ్ల దందా ప్రస్తుత సీజన్ నుంచే కొనసాగుతుందా ,గతంలో కొనసాగిందా అనే కోణంలో పీడి దృష్టి సారించి వివరాలు సేకరిస్తున్నారు .వసూళ్ల పర్వంలో ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షి ౦చకుండా శాఖా పరమైన చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ ఆదేశాలతో సంబంధిత అధికారులు పూర్తిస్థాయి నివేదికను తయారు చేసే పనిలో నిమగ్నమయ్యారు. డబ్బులు ఇచ్చిన వ్యవహారాలు ఎలా బట్టబయలు అయినాయోన ని అంతుచిక్కని సమస్యగా మారడంతో తలలు పట్టుకుంటున్నారు. ఏ సిబ్బంది ద్వారానైతే డబ్బులు పుచ్చుకున్నారో తమ వివరాలు బయట చెప్పొద్దంటూ మంగళవారం ఉదయం నుంచే ఫోన్లు చేసి బ్రతిమిలాడుకోవడం గమనార్హం. ఉన్నత అధికారుల విచారణలో తమ పేర్లు ఎక్కడ బయటపడతాయోనని కొనుగోలు కేంద్రాల నిర్వహణ నుంచి ముడుపులు లాగిన అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి

## విద్యార్థులకు భరోసా టీం అవగాహన

నూతనకల్.. జూలై 01 ప్రభాత వార్త



.మండల పరిధిలోని పెదనెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భరోసా టీం విద్యార్థినీ విద్యార్థులకు వివిద అంశాలపై మంగళవారం అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొబైల్ వినియోగం తో కలిగే అనర్థాలు,సోషల్ మీడియా లో అపరిచితులతో స్నేహం వలన కలిగే అనర్థాలు,సైబర్ నేరాలు,బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, పోక్సో చట్టం, ఫోటో మార్ఫింగ్ చేసి బెదిరించడం తెలియని వయసులో అపరిచితుల తో స్నేహం విషయం లో చాలా జాగ్రత్తగా ఉండాలని,సోషల్ మీడియాకు దూరంగా ఉండి.. భద్రత కు,బంగారు భవిషత్తు కు పునాదులు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి శివయ్య. హరికృష్ణ చారి, ఉమారాణి, వెంకయ్య, సువర్ణ లక్ష్మి , షమీమ్ సుల్తానా, ప్రశాంతి, విజయలక్ష్మి ,సుధీర్ కుమార్ ,సైదయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బీరువా బహూకరించిన సోమేశ్

తిరుమలగిరి జూలై 1 ప్రభాత వార్త

మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రముఖ వ్యాపారవేత్త మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాపాక సోమేష్ మంగళవారం నాడు బీరువాతో పాటు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ కు అందజేశారు ఈ సందర్భంగా సోమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిరుపేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నందున తన వంతుగా కళాశాల అభివృద్ధిలో భాగంగా సహాయాన్ని అందించాన ని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# కోవిడ్ లో డాక్టర్ల సేవలు స్ఫూర్తి దాయకం

*మిర్యాలగూడ. జులై 1 ప్రభాతవార్త*





ఆరోగ్య తెలంగాణ సాధనకై తెలంగాణ ప్రభుత్వము చేస్తున్న కృషికి వైద్యులు, సిబ్బంది కార్యోన్ముఖులు కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ఆర్)అన్నారు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కనిపించే దేవుళ్లుగా వైద్యులను ప్రజలు నమ్ముతారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్థ సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. కోవిడ్ సమయంలో ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు వైద్యులు చేసిన సేవలుస్ఫూర్తి దాయకం అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏరియా ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి పీజీ కళాశాల ప్రారంభనికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ వైద్యులు సిబ్బంది అంకితభావంతో పనిచేసి పేదలకు సేవ చేయ ాలన్నారు. వైద్యులపై దాడులను అ డ్డుకునేందుకు చర్యలు తీసుకు ంటామన్నారు. పలువురు సీనియర్ డాక్టర్లు మాట్లాడుతూ డాక్టర్స్ డే ను నిర్వహించి ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులను సిబ్బందిని ఏకంచేసిన ఘనత ఎమ్మెల్యే బిఎల్ఆర్ దేనన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ నాగేంద్ర బోక్రే, రాజు, కృష్ణ ప్రసాద్, ముద్వ రామారావు, పద్మనాభ రెడ్డి, శ్రీనివాసరాజు, అంజయ్య, అశోక్ రెడ్డి, గంగావర ప్రసాద్, మంజుల, శేఖర్ రెడ్డి, అశోక్ కుమార్, కేసా రవి, గీత వాణి, శ్రీనివాస్ సమరద్. డాక్టర్ పాక రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

*నాగారం జూలై 01ప్రభాత వార్త*

భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు.మంగళవారం నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురంలో భూభారతి అర్జీల పరిశీలన ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు సమక్షం లో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఆర్జీల ప్రక్రియను,రెవెన్యూ అధికారుల వద్ద ఉన్న రెవెన్యూ రికార్డులను స్వయంగా పరిశీలించారు.రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న రైతులు పరిశీలనకు వచ్చిన రెవెన్యూ అధికారులకు తమ పూర్తి సహకారం అందించాలని సమస్యకు సంబంధించిన ఆధారాలు దస్తావేజులు తప్పక అధికారులకు చూపించాలని రైతులకు సూచించారు.ఈ



కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్ రావు,తాహసిల్దార్ హరి కిషోర్ శర్మ,సీనియర్ అసిస్టెంట్ షఫీ మహమ్మద్,సర్వేయర్ సాయి,రాజు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లికల్ ఎత్తిపోతల పథకం పనులను త్వరగా పూర్తిచేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జులై 01:*

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నెల్లికల్ ఎత్తిపోతల పథకం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రాజక్ట్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, తిరుమలగిరి సాగర్ మండలం, నెల్లికల్ లో నిర్మిస్తున్న నెల్లికల్ ఎత్తిపోతల పథకం పంపు హౌస్, పైప్ లైన్ నిర్మాణ పనులను తనిఖీ చేశారు.వర్షం వల్ల పనులు ఆగిపోకుండా ముందే పూర్తి చేసే విధంగా ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు ఏజెన్సీ చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని పనులు పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రెషర్ మెయిన్ కు సంబంధించి భూసేకరణ అవార్డు పాస్ చేయడమే కాకుండా, చెల్లింపులు సైతం చేయడం జరుగుతున్నదని, ఈ పని సైతం త్వరగా పూర్తి చేయాలన్నారు .గ్రావిటీ మెయిన్ కు సంబంధించి సర్వేను వేగవంతం చేయాలన్నారు. నాగార్జునసాగర్





ప్రాజెక్టు జలాల ఆధారంగా తిరుమలగిరి సాగర్ మండలం లోని గ్రామాలు, మరికొన్ని గ్రామాలు కలిపి మొత్తం 11 గ్రామాలలో ని 24624 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించి చేపట్టిన నెల్లికల్ ఎత్తిపోతల పథకం పనులు శరవేగంగా నడుస్తున్నాయి. ఈ పనుల్లో భాగంగా పంప్ హౌస్, పైపులైన్ పనులు కొనసాగుతున్నాయి. గ్రావిటీ మెయిన్ సర్వే పనులు నడుస్తుండగా, ప్రెస్సర్ మెయిన్ కు సంబంధించి భూసేకరణ పూర్తయింది.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ప్రాజెక్టు డిప్యూటీ ఇంజనీర్ సీతారాం, అసిస్టెంట్ ఇంజనీరు రవి, పెద్దఊర తహసిల్దార్ శ్రీనివాస్, ఏజెన్సీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఘనంగా శ్రీహనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు జూలై 1 ప్రభాతవార్త*



స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో మంగళవారం సందర్భంగా శ్రీహ నుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పుష్పమాలికలతో అలంకరణ, తమలపాకులతో అభిషేకములు, అర్చనలు, మంగళ హార తులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమా ర్,సుదర్శనం ప్రసాదాచారు ్యలు,మోఎ ానకృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణయాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో పీర్ల పండు

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 1 .*



. నాగార్జునసాగర్ పర్యాటక కేంద్రంలో అతిపెద్ద పండు.. పీర్ల కొట్టంలో కొలువు తీరిన పీర్లు.. పండగ వైభవాన్నిచూడడానిక నందికొండ ప్రజల ఆసక్తినాగార్జునసాగర్ ప్రపంచక పర్యటన కేంద్రం లో ధూంధాంగా జరుపుకునే అతి పెద్ద పండుగ పీర్ల పండుగ, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పీర్ల పండుగను హిందూ, ముస్లింలు సోదర భావంతో అత్యంత వైభవంగా జరుపుకుంటారు. నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణంలో భాగంగా వచ్చిన జానయ్య కుటుంబం సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది ఇంత ఘనంగా జరుపుకునే మోహర్రం పండుగ నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ నందికొండ లో ఇంత వైభవంగా నిర్వహించే పండుగను చూడడానికి చుట్టు పక్కల గ్రామస్తులకే కాకుండా బంధువులు సైతం పెద్దగా వస్తుంటారు. దీంతో గ్రామంలో వారం రోజుల పాటు పండుగ వాతా వరణం నెలకొంటుంది.ప్రతి ఏటా ఆనవాయితీగా..నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ లో పెద్దగా ముస్లిం కులస్తులు పెద్దగా లేకపోయినప్పటికీ పీర్ల పండగను కులమతాలకు అతీతంగా కాలనీ వాసులు నేటికి అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది ఆనావాయితీగా కాలనీలు ఏకమై బీసీ కాలనీ నడిబొడ్డున ఉన్న పీర్ల కొట్టంలో ఎక్కడా లేని విధంగా పీర్లను ప్రతిష్ఠిస్తారు. మోహర్రం మాసంలో పుణ్యం కలుగాలని కోరుకుంటూ కొత్తమంది భక్తులు పది రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపడతారునాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పెద్ద ఎత్తున వారం రోజుల పాటు రాత్రి వేళలలో డప్పు దరువులు, జానపద గేయాలు పాడుతూ అలువా ఆటను ఆడుతారు. ఆలువా ఆటను చూడడానికి ఊరి జనమంతా తరలివచ్చి గంటల తర బడి ఆసక్తిగా తిలకిస్తారు. డప్పు చప్పుళ్ల మధ్య పీర్లను ఊరేగింపుగా ఇంటింటికీ తిరుగగా ఊదు, దట్టీలు, మలీద ముద్దలు, బెల్లం, కానుకలు సమర్పించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. ప్రధాన వీధుల్లో మేళ తాళాల మధ్య పీర్లను ఊరేగించి సమీప లో నిమజ్జనం చేస్తారు. ఉత్సవాల ముగింపు కార్యక్రమం రోజున ఏలాంటి బేదాభిప్రాయాలు లేకుండా కులమతాలకు అతీతంగా జనజాతరలా కొనసాగుతుంది.

## డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు సన్మానం



*హుజూర్ నగర్ టౌన్, జూలై 1, ప్రభాతవార్త :*

డాక్టర్స్ డే రోజు సందర్భంగా మంగళ వారం హుజూర్ నగర్ కు చెందిన వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ లెజెండ్ ల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న 10 మంది డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపి శాలు వాలతో సత్కరించారు.సన్మానం. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రవి,డాక్టర్ సతీష్ రెడ్డి, డాక్టర్ అమృత్, డాక్టర్ వనజ తో పాటు డాక్టర్ శేఖర్, డాక్టర్ కామిశెట్టి సతీష్ కుమార్, డాక్టర్ జాన్ మొహమ్మద్ లకు సన్మానించి వారి సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారా వు, సెక్రటరీ వీరవెల్లి కొండలు, వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి, వెంకటేశ్వర్లు నిత్య శ్రీ, గీత వరలక్ష్మి ్మ, గోపి, ప్రవీణ్, సతీష్ దయాకర్, నరసింహారావు, నానీ, కొండలరావు, ఆదినారాయణ తదిత రులు పాల్గొన్నారు.

## 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



*హుజూర్ నగర్ టౌన్, జూలై 1, ప్రభాతవార్త :*

జూలై 9న జరిగే ఐక్య కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మెను జయ ప్రదం చేయాలని సిఐటి యు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి అంజయ్య అన్నారు. హుజూర్ నగర్ పట్ట ణం లోని భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో మంగళ వారం ఆయన పాల్గొని మాట్లా డుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికుల ప్రయోజనాల కొరకు ఏర్పడిన 1996 కేంద్ర చట్టం పకడ్బందీ గా అమలు చేయాల ని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన 4 నూతన లేబర్ కోడ్ ల వల్ల దేశం లోని అన్ని కార్మిక వర్గాలకు హాని కలిగించే విధం గా ఉందని విమర్శించారు. జులై 9 న దేశ వ్యాప్త సమ్మె కు అనేక కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని పిలుపు లో భాగంగా నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికు లందరూ సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చల్లా జయ కృష్ణ, పట్టణం ప్రధాన కార్యదర్శి కొమర రాజు, కోశాధికారి కంచు పాటి రాంబాబు, శీలం వేణు, ఉప్పతల నరేష్, రామకృష్ణ, షేక్ నాగుల్ మీరా గోవిందు, వీరస్వా మి, ములకలపల్లి పద్మ, నరసిం హా రావు, అక్బర్, సాయి, వెంకట నర్సయ్య, నాగేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆయిల్ పామ్ తోటలను సాగుచేయాలి

*అనంతగిరి జులై 01 ప్రభాత వార్త:*

ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేస్తే రైతులు ఆర్థికగా అభివృద్ధి చెందవచ్చని జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు.మంగళవారం త్రిపురవరం రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగు పైన నిర్వహించిన రైతు అవగాహనా సదస్సు లో మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థికగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు.ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగో వ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/ చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడును. గరిష్టంగా ఒక రైతుకు 12:50 ఎకరాల వరకు డ్రిప్పు రాయితీ వర్తిస్తుందనీ నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి,అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను,వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్నాసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు.. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ ఉద్యాన అధికారిని పి అనిత,సాంకేతిక ఉద్యాన అధికారి ఎం మహేష్,పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జె హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్,ఏ ఈ ఓ అన్వేష్,,క్షేత్ర సహాయకులు మటంపల్లి నరేష్,లక్ష్మణ్,రైతులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి పొదుపు చేసే అలవాటు కావాలి





*తుర్కపల్లి, జూలై 1 ప్రభాత వార్త*

ప్రతి వ్యక్తికి పొదుపు చేసే అలవాటు కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎల్డీఎం శివరామకృష్ణ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని అక్షరాక్షత కేంద్రంలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలంటే ముందుగా వస్తున్న ఆదాయం నుండి పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఆ పొదుపు ఆర్బిఐ గుర్తింపు పొందిన సంస్థల్లో మాత్రమే చేసుకోవాలని, ప్రైవేట్ వ్యక్తులను గాని సంస్థలు గాని నమ్మి మోసపోవద్దని అన్నారు. వృధా ఖర్చులు చేయకుండా తమ కుటుంబాల కోసం మాత్రమే డబ్బులు ఖర్చు పెట్టుకోవాలని మిగతా డబ్బులు పొదుపు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు ఆఫీసర్ వంశీ ,నాగేష్, సాయికుమార్, మాజీ సర్పంచ్ వీసం రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎరుకల వెంకటేష్ గౌడ్, గ్రామ పాల సంఘం చైర్మన్ గిద్దె సుధాకర్, గ్రామస్తులు దేవరుప్పల మల్లేష్, మాధవరం రాజయ్య ,కొండం వెంకటేష్ గౌడ్, కారోబార్ ఎరుకల స్వామి, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు నాగరాజు, నవీన్ పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లను శరవేగంగా నిర్మించాలి:అదనపు కలెక్టర్ వీరారెడ్డి.

*ఆలేరు జులై 1 ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇండ్ల పనులు శరవేగంగా, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.మంగళవారం ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిర్ణిత సమయంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవాలన్నారు. ఇండ్లకు సంబంధించిన మెటీరియల్ ను తెచ్చుకోవడానికి డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి ఇండ్ల పనులు చేపట్టాలన్నారు. అనంతరం ప్రభుత్వం జమ చేసిన తదుపరి తిరిగి చెల్లించవచ్చని సూచించారు.ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా లబ్ధిదారులకు సరఫరా అయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.మేస్త్రీ తో మాట్లాడి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు.ఎంత తొందరగా పూర్తి చేసుకుంటుంటే ప్రభుత్వం ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తుందన్నారు. అనంతరం మందనపల్లి లో ఉన్న రేషన్ దుకాణాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జూన్, జూలై, ఆగస్టు మాసాలకు లబ్ధిదారులకు బియ్యం సరఫరా అయిపోయిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రేషన్ దుకాణంలో ఉన్న బియ్యం బస్తాల స్టాక్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి. ఆంజనేయులు, నాయకులు ఉట్కూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

*నేరేడుచర్ల జూలై 1 ప్రభాతవార్త*

నేరేడుచర్లమండలం దాచారం గ్రామానికి చెందిన పలువురికి రాష్ట్ర పౌర సరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన్న వెంకట రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావులు స్థానిక పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. సాలయ్య 60వేల రూపాయలు, కోడి శ్రవణ్ 46వేల రూపాయ లు, సంకలమద్ది వెంకటరెడ్డి 47,500 రూపాయల విలువగల చెక్కులను అందజేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు పేర్వాల రంగారెడ్డి, కొణతం రాంరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీను, పగిడి నవీన్, కోన సత్యనారాయణ, వీరబాబు, సిరికొండ లక్ష్మణ్, బార్గవ సైదులు, పెండెం హరిబాబు, పెరమళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

*రాజాపేట జూలై 1 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మంగళవారం తనిఖీ చేశారు. పిఎసిఎస్ సొసైటీ, రైతు ఆగ్రోస్ మన గ్రోమోర్ సాయి దుర్గ ఏజెన్సీ దుకాణాలలో రిజిస్టర్లను తనిఖీ చేశారు. స్టాక్ వివరాలు అమ్మిన వివరాలు, రైతుల వివరాలు వెంటవెంటనే ఈపాస్ మిషన్లలో నమోదు చేయాలని, స్టాక్, ఈపాస్ లో వివరాలు సరిపోయేలా ఉండాలన్నారు. నకిలీవిత్తనాలు, ఎరువులు విక్రయిస్తే నిరక్ష ్యల్ల వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలు మండల వ్యవసాయ అధికారి పద్మజ తదితరులు ఉన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష

*తుర్కపల్లి, జూలై 1 ప్రభాతవార్త*

త్తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి మోతిలాల్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా తహసిల్దార్ దేశ నాయక్ మాట్లాడుతూ స్టీలు, సిమెంటు, ఇసుక ,ఇటుక సప్లై చేసేవారు, మేస్త్రీలు మార్కెట్ ధర కంటే లబ్ధిదారుల వద్ద ఎక్కువ వసూలు చేయకూడదని ,ఒకవేళ ఎవరైనా నియమ నిబంధనలోల్లంగించి ఎక్కువ ధరలు లబ్ధిదారుల నుండి వసూలు చేసినచో చర్యలు తీసుకుంటామని అన్నారు. మధ్యతరగతి కుటుంబం వారికి మీ వంతు కూడా సహకారం అందించాలని కోరారు. ప్రత్యేక అధికారి మోతిలాల్ మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరగా తమ యొక్క ఇండ్ల ముగ్గు పోసుకొని త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఆదేశించిన కొలతల ప్రకారం బేస్మెంట్ 400 నుండి 600 అడుగుల వరకు మాత్రమే 12 ఎం ఎం స్టీల్ రాడులను మాత్రమే పిల్లర్లకు నిర్మించుకోవాలని అన్నారు. ఎస్సై తక్యుద్దీన్ మాట్లాడుతూ లబ్ధిదారులకు తమకు ఎన్ని ట్రిప్పుల ఇసుక మంజూరి అయినదో అన్ని ట్రిప్పులు మాత్రమే తీసుకొని గృహ నిర్మాణానికి వినియోగించుకోవాలని, అదనంగా అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేయకూడదని లేనిచో అదనంగా అక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏ ఈ స్వర్ణ, పంచాయితీ కార్యదర్శులు , మెటీరియల్ సప్లై దారులు, పాల్గొన్నారు

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

*రాజాపేట జూలై 1 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మంగళవారం తనిఖీ చేశారు. పిఎసిఎస్ సొసైటీ, రైతు ఆగ్రోస్ మన గ్రోమోర్ సాయి దుర్గ ఏజెన్సీ దుకాణాలలో రిజిస్టర్లను తనిఖీ చేశారు. స్టాక్ వివరాలు అమ్మిన వివరాలు, రైతుల వివరాలు వెంటవెంటనే ఈపాస్ మిషన్లలో నమోదు చేయాలని, స్టాక్, ఈపాస్ లో వివరాలు సరిపోయేలా ఉండాలన్నారు. నకిలీవిత్తనాలు, ఎరువులు విక్రయిస్తే నిరక్ష ్యల్ల వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలు మండల వ్యవసాయ అధికారి పద్మజ తదితరులు ఉన్నారు.

# ఇష్టానుసారంగా ఆక్రమణకు గురవుతున్న మర్రిగూడ ఆర్ అండ్ బి రోడ్డు

## ...నిర్లక్ష్యధోరణిలో అర్ అండ్ బి అధికారులు ..రోడ్డుకు ఇరువైపులా వ్యాపార సంస్థల డబ్బాలు,సూచికల బోర్డులు



మర్రిగూడ,1జులై,ప్రభాతవార్త:

మర్రిగూడ చౌరస్తానుండి మాల్,నాంపల్లి రహదారిల గుండా ఆర్అండ్బి రోడ్డ ఇష్టానుసారంగా ఆక్రమణకు గురవుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.వ్యాపార సంస్థలు ఆర్ అండ్ బిరోడ్డు ఇరువైపులా కనీసం 50ఫీట్ల దూరంలో ఉండాల్సిన రోడ్డును 10ఫీట్లలోపల పాన్ డబ్బాలు,వ్యాపారసంబంధిత సూచికలను అమరుస్తున్నారు.దీంతో వాహన ఎదురెదురు రాకపోకలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిఏమని ప్రశ్నిస్తే ఒకరిపై ఒకరు దూషణలతో సంభాషించుకుంటున్నారు.ఆర్ అండ్ బి అధికారులకులేని ఆరాటం మీకెందుకని తీవ్రంగా కఠిన పదజాలాలతో దూషించుకుంటున్నారు. మర్రిగూడ,రాజపేటతండా గ్రామపంచాయతీల కార్యదర్శుల అనుమతితోనే డబ్బాలను, సూచికలను అదేవిదంగా కమర్షియల్ ప్లాట్లకు కృష్ణ నీటి నల్లా కనెక్షన్లను అమర్చుకున్నట్లు ఆయా సంబంధిత యజమానులు తెలపడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అర్ అండ్ బి అధికారులు అప్రమత్తతతో కలిగి తగు చర్యలు తీసుకొని ఆక్రమణకు గురైన ఆర్అండ్బి రోడ్డును సంరక్షించాల్సిన బాధ్యత ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై ప్రభాతవార్త ఆర్అండ్బి జెఈని వివరణ కోరగా,తక్షణమే జిల్లా అధికారులకు తెలిపి చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



మోటకొండూర్ జులై 1 ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మోటకొండూరు మండల కేంద్రంలోని బీసీ గురుకుల బాలికల హాస్టల్ నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో కిచెన్ పరిశీలించారు వండిన ఆహారాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థిని విద్యార్థులకు పెట్టాలన్నారు. హాస్టల్ గదులు వర్షం వచ్చినప్పుడు కురుస్తున్నాయని చెప్పడంతో వెంటనే మరమ్మత్తులు చేపిస్తానని తెలిపారు .హాస్టల్ వచ్చేవారికి రోడ్డు సరిగ్గా లేకపోవడంతో రోడ్డు వేయించాలని విద్యార్థులు కోరడంతో వెంటనే స్థానిక ఎంపీడీవో తో మాట్లాడి రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు అందరూ కూడా ఇప్పటి నుండే బాగా చదువుకోవాలని, వార్షిక పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన వారికి సైకిల్లను బహుమతిగా అందజేస్తామని తెలిపారు

## సమ్మె నోటీస్ అందజేసిన ఆశాలు



తల్లాడ, జులై 01, ప్రభాతవార్త

ఈ నెల 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యులకు ఆశా వర్కర్లు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకురాలు తాళ్ళ రాణి, ఎం. అన్నమ్మ, పి.వేణి, జే. శాంతమ్మ, పి. సరిత, శాంత, విజయ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ దంపతులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

తల్లాడ, జులై 01, ప్రభాతవార్త

డాక్టర్ డేను పురస్కరించుకుని తల్లాడ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మట్టా దయానంద్ దంపతులను ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. వైద్య వృత్తిలో ఉండి ప్రజాసేవకు అంకితమైన మీ సేవలు నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, మర్సకట్ల బాబురావు, మొక్కా బసవయ్య, ఇనపనూరి సీతయ్య, దాసరి శ్రీనివాసరావు, రోజాను తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ధరఖాస్తుల వెంటనే పరిష్కరించాలి



మర్రిగూడ,1జులై,ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించిన రెవన్యూ సదస్సులలో బాధితులనుండి స్వీకరించిన ధరఖాస్తులను విచారణ జరిపి తక్షణమే పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి అన్నారు.మంగళవారం మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలుచేపట్టి,,రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.స్వీకరించిన 1272 ధరఖాస్తుల వివరాలను సేకరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో రైతులనుండి అందిన ధరఖాస్తులలో ఎలాంటి అవకతవకలు పాల్పడకుండా ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎల్పీవో రాకపై ముందస్తు సమాచారం అందించని అధికారులు



మర్రిగూడ,1జులై,ప్రభాతవార్త:

మర్రిగూడ మండలం ఒకటి రెండు గ్రామాల్లో నర్సరీలను పరిశీలించి వెళ్లిపోయిన డిఎల్పివో శంకర్నాయక్ ముందస్తు సమాచారం పత్రికా విలేకరులకు తెలపకపోవడం అధికారుల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనంగా మారిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మొక్కుబడిగా విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులపై కూడా జిల్లా అధికారులు శీతకన్న పెట్టకుండా ఎప్పటికప్పుడు ప్రజాసంబంధిత అవసరాలు,వినియోగాలను ప్రజలకు చేరువ చేసేవిదంగా ప్రింట్మీడియా ప్రతినిధులకు తెలియజేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వాగును పరిశీలించిన అధికారులు

తల్లాడ, జులై 01, ప్రభాతవార్త

మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో ఉన్న వాగును తహశీల్దార్ వి. సురేష్కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్బాబు పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు ఇసుక పంపిణీ చేయడం కోసం ఆ వాగును పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అశోకారాణి, గిర్దావర్ ఎం. భాస్కర్ తదితరులున్నారు.



## డా.నాగిళ్ల నర్సింహకు ఘనంగా సన్మానం



చండూరు,1జులై,ప్రభాతవార్త:

డాక్టర్సడే సందర్భంగా మంగళవారం చండూరుపట్టణ వాకర్స్ కమిటీ అధ్యక్షులు,ఆర్ఎంపిల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు డా.నాగిళ్ల నరసింహను పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు కోరిమి ఓంకారం, మునుగోడు నియోజకవర్గ టిడిపి నాయకులు అబ్బనబోయిన అంజయ్యయాదవ్,విశ్వకర్మల సంఘం జిల్లా నాయకులు నారబత్తల విశ్వనాథం,కర్నాటి వెంకటేశం,సోము కృష్ణయ్య,బొడ్డు ముత్తయ్య,బోయపల్లి రాములు, మాదగోని ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్కార్డులపై ఫిర్యాదుదారులకు న్యాయం చేయండి

గట్టుప్పల్,1జులై,ప్రభాతవార్త:

మండలంలో రేషన్కార్డుదారులు తగిన సమాచారం లేక అయోమయంలో పడుతున్నారు,ఆన్లైన్లో కొత్త రేషన్ కార్డులకు ధరఖాస్తు చేసిన ఫిర్యాదుదారులు ఎక్కడ ఇవ్వాలో,ఏ కార్యాలయంలో సంప్రదించాలో స్పష్టతలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,ఈ నేపథ్యంలో

.కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బొట్టు శివకుమార్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి కీలకంగా స్పందించారు.ఫిర్యాదుదారులు ఎమ్మార్వో కార్యాలయంవద్దకు వెళ్లినప్పటికీ మీరు ఆన్లైన్లో చేశారు కాబట్టి మేమేమీ చేయలేమని అంటున్నారని,ఇది ప్రజలకు తీవ్ర అన్యాయమని అభిప్రాయపడ్డారు.ధరఖాస్తు చేసిన ప్రతి ఫిర్యాదుదారుని ధరఖాస్తు పరిశీలించి రేషన్కార్డు జారీ చేయాల్సిన బాధ్యత అధికారులేదనని ఆయన స్పష్టం చేశారు.తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం చూపకపోతే ధరఖాస్తుదారులతో కలిసి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.సమస్య ఇలాగే కొనసాగితే ఆర్డీవో,సివిల్ సప్లై అధికారుల దృష్టికి తీసుకెళతామని,బాధ్యతారాహిత్యంతో ఉన్న అధికారులపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామన్నారు.ప్రభుత్వ పాలన లోపాలవల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకూడదని ఆయన పేర్కొన్నారు.

## సమాజ శ్రేయస్సులో వైద్యులది కీలక పాత్ర



కొండమల్లేపల్లి,1జులై,ప్రభాతవార్త:

సమాజ శ్రేయస్సులో వైద్యులది కీలక పాత్ర అని కాంగ్రెస్పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్రెడ్డి అన్నారు.కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మంగళవారం స్థానిక నాయకులంతా కలిసి డాక్టర్సడే సందర్భంగా ప్రముఖ వైద్యులు డా.ఊట్కూరి వెమన్రెడ్డిని శాలువాతో సన్మానించి,వారితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజంయొక్క శ్రేయస్సు,సంక్షేమంకోసం వైద్యులు అపారమైన కృషి చేస్తున్నారని,ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి మెరుగైన వైద్యం అందించి పునర్జన్మ ప్రసాదించే వైద్యులు దైవ సమానులని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు చిలివేరు స్వామి,నందీశ్వర్,రమేష్నాయక్,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,బంజారా సంఘం అధ్యక్షులు రామావత్ లాల్నాయక్,మాజీ ఎంపిటిసి జగన్నాయక్,మాజీ సర్పంచ్ నీలం శ్రీనివాస్యాదవ్,వస్కుల బక్కలయ్య,పాండునాయక్,గణేష్,శ్రీనివాస్,నాగేంద్ర,ఖదీర్,మహేందర్,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.